# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 7 మార్చి 2025

సంపుటి: 14, సంచిక: 334 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


మూడు దశాబ్దాల తరవాత...

## ఒకే వేదికపై తోడళ్లుల్లు



పరస్పరం ఆలింగనం చేసుకున్న బాబు, దగ్గుబాటి

2



సోషల్ మీడియా యాప్ 'ఎలిమెంట్స్'ను లాంచ్ చేసిన వెంకయ్య

2

# ఎస్సీ కులాల వర్గీకరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం



### 6 గంటలుగా కొనసాగిన కేబినెట్ సమావేశం

- ఈనెల 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- 27 వరకు కొనసాగనున్న సమావేశాలు
- ఉగాది నుంచి భూభారతి అమలు చేయాలని నిర్ణయం
- ప్యూచర్ సిటీ కోసం కొత్త బోర్డు ఏర్పాటు
- కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు

హైదరాబాద్ మార్చ్ 6 (నిఘా న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఉద్దేశించిన ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే, విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రిమండలి తీర్మానించింది. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సిఫారసులను మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. దీనిపై శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టాలని తీర్మానించింది. డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు చేసింది. తెలంగాణలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) వివరాలు నమోదు చేసుకోవడానికి రెండోసారి ఇచ్చిన గడువు పూర్తయిన నేపథ్యంలో ఆ వివరాల ఆధారంగా మంత్రిమండలి నిర్ణయాలు తీసుకుంది. ఎస్సీ వర్గీకరణపై ..మిగతా 2లో



తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు

## ఖాయమైంది

రేవంత్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు

ఎమ్మెల్సీల విజయం కాంగ్రెస్‌కు చెంప పెట్టులాంటి తీర్పు: బీజేపీ విక్టరీపై కిషన్‌రెడ్డి

హైదరాబాద్ మార్చ్ 6 (నిఘా న్యూస్) ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన అనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని ..మిగతా 2లో



## కాంగ్రెస్‌కు రంజాన్ గిఫ్ట్

ఇకపై ఏ ఎలక్షన్ జరిగినా బీజేపీదే గెలుపని ధీమా

ఎమ్మెల్సీ చాంపియన్ ట్రోఫీ బీజేపీదే: బండి సంజయ్

కరీంనగర్ మార్చి 6 (నిఘా న్యూస్) రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల చాంపియన్ ట్రోఫీలో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమని ..మిగతా 2లో

## దేశ చరిత్రను వక్రీకరించారు

దేశానికి న్యాయం జరిగేలా చేయలేదు

ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణలో నిర్మలా సీతారామన్

పుస్తకం కోసం బాగా అధ్యయనం చేసానన్న దగ్గుబాటి

విశాఖపట్నం మార్చ్ 6 (నిఘా న్యూస్) చరిత్ర అనేది ఒక సముద్రం అని తెలుసు కోవాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర, అనే పుస్తక తెలుగు ఇంగ్లీష్ వెర్షన్ ఆవిష్కరణ కార్యక్రమంలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. పుస్తకంలో కొన్ని అంశాలను చదివానని, ప్రపంచ చరిత్రను క్రోడీకరించి సమగ్రంగా ..మిగతా 2లో




## తోడల్లుడిలో ఇంత డెప్త్ ఉందనుకోలేదు



ఎన్టీఆర్ దగ్గర ఇద్దరమూ తర్ఫీదు పొందాం

ఎన్టీఆర్ ఆదేశాలను తప్పకుండ పాటించేవాళ్లం

దగ్గుపాటి రచించిన పుస్తకావిష్కరణ సభలో చంద్రబాబు

2



అడిగితే సలహాలు ఇస్తానన్న...

## జానారెడ్డి ఇంటికి సీఎం రేవంత్

జానారెడ్డికి కీలక పదవి దక్కనున్నట్లు సమాచారం

హైదరాబాద్ మార్చ్ 6 (నిఘా న్యూస్) మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆయన్ను ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమించనున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్నది. ఈ మేరకు ఈ మధ్యాహ్నం సీఎం రేవంత్‌రెడ్డి అత్యవసరంగా మాజీ మంత్రి నివాసానికి వెళ్లడంతో ఈ వార్తలు గుప్పుమంటున్నాయి. కేబినెట్ భేటీకి ..మిగతా 2లో

## రాష్ట్ర సమస్యలపై.. పార్లమెంటులో నిలదీయండి

పోలవరం ఎత్తు తగ్గింపు.. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణలపై మాట్లాడండి

పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలకు జగన్ సూచించారు



అమరావతి మార్చి 6 (నిఘా న్యూస్) రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గట్టిగా గళం వినిపించండని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశర చేశారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తు ఎంతో కీలకం అన్నారు. ఈ ప్రాజెక్టు ఎత్తు ..మిగతా 2లో

## బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు



ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి ఒప్పందం

మంత్రుల ఘాటు విమర్శలు

హైదరాబాద్ మార్చ్ 6 (నిఘా న్యూస్) ఎమ్మెల్సీ కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిజెపి, బిఆర్ఎస్ కుట్ర చేసిందని తెలంగాణ ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. ఎమ్మెల్సి ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై గాంధీభవన్ లోఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ కలిసి రంజాన్ గిఫ్ట్ ఇచ్చాయా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కలిసి పని చేశాయని బిఆర్ఎస్ బలం అంతా పెట్టి బిజెపికి సపోర్ట్ చేసిందని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఆ రెండు పార్టీలు కలిసి ఓడించాయని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చానన్నారు. తాము బిజెపికి ఎన్నో గిఫ్టులు ఇచ్చామని, త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ..మిగతా 2లో



## సోషల్ మీడియా యాప్...

# 'ఎలిమెంట్స్'ను లాంచ్ చేసిన వెంకయ్య

**న్యూఢిల్లీ మార్చ్ 6 (నిఘా న్యూస్)** దేశంలో రూపొందిం చిన తొలి సోషల్ మీడియా సూపర్ యాప్ 'ఎలిమెంట్స్ ను ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆదివారం లాంచ్ చేశారు. ఢిల్లీలోని తన నివాసంలో ఈ యాప్ ను లాంచ్ చేస్తూ.. యాప్ తయారీలో పాల్గొన్న ఐటీ ఎక్స్ పర్ట్ ను ఆయన మెచ్చుకున్నరు. గురు పౌర్ణమి రోజున ఈ యాప్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఎనిమిది లోకల్ లాంగ్వేజ్ లలో వస్తున్న ఈ యాప్ ను రాబోయే రోజుల్లో మరిన్ని భాషల్లో అందుబాటులోకి తేవాలని కోరారు. మన దేశంలో తయారయ్యే వస్తువులు, లభించే సేవలను ఇంటర్నేష నల్ లెవెల్‌కు తీసుకెళ్లేం దుకు ప్రతీ ఇండియన్ ప్రయత్నం చేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన ఆత్మనిర్భర్ భారత్ ఉద్దేశం కూడా ఇదేనన్నారు. ప్రధాని ప్రకటించిన 'ఆత్మనిర్భర భారత్ యాప్ ఇన్నొవేషన్ చాలెంజ్' స్ఫూర్తి గా కొత్త యాప్ లను తయారు చేయాలని చెప్పారు. 21 సెంచరీలో కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలంటూ యూత్ ను, టెక్నాలజీలో ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉండాలని పిలుపు నిచ్చారు. దీనికి అనుకూలంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు మార్చుకోవాలని సూచించారు. ఈ ప్రోగ్రాంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్, యోగా గురువు బాబా రాందేవ్ , బిజినెస్ మెన్ అనంత్ గోయెంకాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# రాష్ట్ర సమస్యలపై.. పార్లమెంటులో నిలదీయండి

**మొదటి పేజీ తరువాయి...**

తగ్గింపు రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం.. కేంద్ర కేబినెట్‌లో ఇద్దరు టీడీపీ మంత్రులున్నా.. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించక పోవడం దారుణం అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు టీడీపీ ఎంపీలు వ్యవహరిస్తున్నారని జగన్ మండిపడ్డారు.. ఆంధ్రుల హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడుకోవాలి.. ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై రకరకాలుగా చర్చ సాగుతుంది.. ఉత్తరాదిలో పెరిగనట్లుగా దక్షిణాదిన సీట్లు పెరగవన్న ప్రచారం ఉంది.. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా పార్లమెంటలో ప్రస్తావించాలని ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు.. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయాలి.. అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానం లోనే ఎన్నికలు జరుగుతున్నాయి. మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు ఆ తర్వాత బ్యాలెట్ విధానానికే మారాయని గుర్తుచేశారు. నిరుపేదలకు వైద్య విద్యను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేశారు. పూర్తయిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దిశలో చంద్రబాబు ప్రభుత్వం ఉందని విద్యార్థులకు వైద్య విద్య, ప్రతి జిల్లాలో పేదలకు అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే ఉద్దేశంతో కొత్త మెడికల్ కాలేజీలు నిర్మించామన్నారు.. ఎన్నో వ్యవప్రయాసల కోర్చి అన్ని రకాలుగా నిధులు, భూములు సేకరించి కాలేజీలను నిర్మించాం. వాటిని ప్రైవేటుపరం చేస్తూ మంచి ఉద్దేశాలను కూటమి ప్రభుత్వం నీరు గారుస్తోందని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు, విశాఖ స్టీల్ ప్లాంట్, మిర్చికి మద్దతు ధర, వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ,ఇంకా పలు అంశాలపై ఎంపీల సమావేశంలో చర్చ సాగగా, డీలిమిటేషన్‌పైనా ఎంపీల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. నియోజకవర్గాల పునర్విభజనపై స్పష్టత రావాలి.ఆ మేరకు కేంద్రం స్పందించేలా చొరవ చూపాలి. సమావేశంలో పార్టీ ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు.



# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఖాయమైంది

**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని షన్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి అభినందించారు.

# ఎస్సీ కులాల వర్గీకరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం

**మొదటి పేజీ తరువాయి...**

వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని మరోసారి అధ్యయనం చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఎస్సీ వర్గీకరణపై భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండే విధంగా శాసనసభ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ప్రతిష్టాత్మకమైన ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీకి ఆమోదం. శ్రీశైలం హైవే - నాగార్జునసాగర్ హైవే మధ్య ప్రాంతంలో ఓఆర్ఆర్ వెలుపలి నుంచి ఆర్ఆర్ఆర్ బయట 2 కిలోమీటర్ల ప్రాంతం వరకు దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ విస్తరించి ఉంటుంది. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న 36 గ్రామాలను ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కిందకు బదిలీ చేస్తూ తీర్మానించారు. ఫ్యూచర్ సిటీ మొత్తంగా 7 మండలాలు, 56 గ్రామాలతో విస్తరించి ఉంటుంది. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 90 పోస్టులను మంజూరు చేస్తూ ఆమోదించింది. హెచ్ఎండీఏ పరిధిని విస్తరించాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఆర్ఆర్ఆర్ అవతల 2 కిలోమీటర్ల వరకు హెచ్ఎండీఏను విస్తరించారు. 11 జిల్లాల్లో 104 మండలాల్లో 1355 గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి వస్తాయి.

### కీలక బిల్లుకు ఆమోదం తెలిపిన తెలంగాణ కేబినెట్

మహిళా సాధికారతకు పట్టం కడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి మిషన్ - 2025కు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామాల్లో సెర్ప్ కింద, పట్టణాల్లో మెప్మా కింద ఉన్న మహిళా సంఘాలు ఇకనుంచి ఒకే గొడుకు కింద తెస్తూ తీర్మానం. మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వానికి కనీస వయసును 18 ఏండ్ల నుంచి 15 ఏండ్లకు కుదింపు. అలాగే సంఘాల్లో కొనసాగడానికి గరిష్ట వయసును 60 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

### టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట బోర్డ్

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ ట్రస్టు బోర్డు ఏర్పాటుకు వీలుగా దేవాదాయ చట్టంలో సవరణలు చేయనున్నారు. 2025 - 2030 మధ్య ఐదేళ్లకు గాను టూరిజం పాలసీకి ఆమోదం. రాష్ట్రంలో గుర్తించిన 27 ప్రాంతాలను ప్రత్యేక టూరిస్టు కేంద్రాలుగా తీర్చిదిద్దడం. ఆ ప్రాంతాల అభివృద్ధి చేయడంలో 15 వేల కోట్లకు తగ్గకుండా పెట్టుబడులను రాబట్టేలా పాలసీ రూపకల్పన చేయనున్నారు.
మే నెలలో జరగబోయే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి వచ్చే అతిథులకు ఏ లోటూ లేకుండా ఏర్పాట్లు. 2024 పారా ఒలింపిక్స్ విజేత దీప్తి జీవాంజికి ప్రభుత్వం ఉద్యోగ కల్పన. రెవెన్యూ గ్రామాలకు 10,954 గ్రామాలకు రెవెన్యూ అధికారుల నియామకం. పెద్ద గోల్కొండ సమీపంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి 5 ఎకరాల భూమి కేటాయింపు. కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులకు అనుమతి. అలాగే, గురుకులాలకు మరో 330 పోస్టుల భర్తీకి అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది.
యాదాద్రి భువనగిరి జిల్లాలోని గంధమల్ల రిజర్వాయర్ కెపాసిటీని 4.28 టీఎంసీ నుంచి 1.28 టీఎంసీకి తగ్గించాలని నిర్ణయం. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి నాయకత్వంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని తీర్మానం. పునర్విభజన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరక్కుండా ఉద్దేశంతో అఖిల పక్ష సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయాలను కేంద్రానికి నివేదించాలని నిర్ణయం తీసుకుంది తెలంగాణ కేబినెట్.



# దేశ చరిత్రను వక్రీకరించారు

**మొదటి పేజీ తరువాయి...**

రాశారని తెలిపారు. గతంలో చరిత్ర రాసిన వాళ్ళు దేశానికి న్యాయం జరిగేలా రాయలేదని దేశంపై ఆధిపత్యం చలాయించిన వాళ్ళు తమకు అనుకూలంగా చరిత్రను రాసుకునే ప్రయత్నం జరిగిందని అన్నారు. జరిగినవి జరిగినట్టుగా రాయగలిగే ఆత్మవిశ్వాసం ఉండాలన్నారు. జరిగిన చరిత్రను జరిగినట్టు చెప్పాల్సిన సంస్కృతి మనదని చెప్పుకొచ్చారు. చరిత్రకారులు వారి ఆలోచనలకు అనుకూలంగా చరిత్రను రాశారు కానీ, వాస్తవాలు వెలుగులోకి తీసుకురాలేదని తెలిపారు. చరిత్రను వక్రీకరించి రంగు పులిమే కార్యక్రమం పాశ్చాత్య దేశాల్లో కూడా జరిగిందన్నారు. ఓకిజం అనేది అమెరికాలో జరిగిందని.. ఇప్పుడు ట్రంప్ వచ్చాక ఓకిజం లేదంటే అందులో అర్థం ఏముందని అన్నారు. ఆఫ్టర్ ట్రంప్ వరల్డ్ హిస్టరీ ఇన్ డిఫరెంట్.. దానిపై కూడా అధ్యయనం చేయాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కుటంబమంతా రాజకీయంగా, సామాజికపరంగా విజయాలు సాధించిన కుటుంబమని, ఈ పుస్తకం ఆవిష్కరణ ద్వారా మరో విజయాన్ని సాధించగలరని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పేర్కొన్నార్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర పుస్తకంలో చేయాలని లోతుగా అధ్యయనం చేసి అందులో కొన్ని అంశాలను మాత్రమే 340 పేజీల్లో రాసినట్లు తెలిపారు. ఆది నుంచి నేటి వరకు టెక్నాలజీతో సహా అన్ని అంశాలను, ఇందులో క్రోడీకరించానని అన్నారు. తాను వేదికపై ఎక్కి 30 సంవత్సరాలయిందని.. రాజకీయాల్లో ఉన్నా పుస్తకాలు రాస్తారా అని చాలామందికి అనుమానం ఉంటుందని, చంద్రబాబు కూడా ఇదే విషయాన్ని అడిగారన్నారు. ఇప్పటికీ నాలుగు పుస్తకాలు రాశానని.. ఇది ఐదో పుస్తకమని.. దీన్ని మాత్రం తాను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో టెక్నాలజీ ద్వారా 50 ఏళ్లు బ్రతకొచ్చు అంటున్నారని.. చంద్రబాబు 50 సంవత్సరాలు అంటే మీ అబ్బాయి బాధపడతాడేమో అంటూ చలోక్తులు వేశారు దగ్గుబాటి. 'చాలామంది చంద్రబాబుకు నాకు విభేదాలు అంటారు. ఒకప్పుడు గతంలో ఉండేవి.. ఇది నిజం. కాలంతో పాటు మనం మారాలి. భవిష్యత్తు అనేది ఆశాజనకంగా ఉండాలి. నాకు కోరిక లేవు.. కుటుంబం ఆత్మీయులతో సరదాగా ఉండాలి. నేను చాలా సభల్లో పాల్గొన్నాను.. 30 ఏళ్లలో వేదిక మీద మాట్లాడుతున్నా ఒక మంచి ఉపన్యాసం చేశానని భావిస్తున్నా, చంద్రబాబు చేస్తున్న కృషికి జరిగిపోయిన గతం గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు' అని దగ్గుబాటి వెంకటేశ్వరరావు వెల్లడిరచారు. ప్రపంచ చరిత్రపై పుస్తకం రాసేందుకు చాలా విషయాలు తెలుసుకోవాల్సి వచ్చిందని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ నేతలు, తత్వవేత్తల గురించి పూర్తిగా అధ్యయనం చేసినట్లు తెలిపారు.'ఈ పుస్తకం ఎలా రాశావని చాలా మంది నన్ను అడిగారు. రచనకు ముందు చాలా కృషి జరిగింది. నేను సైన్స్ స్టూడెంట్‌ను.. ఎంబీబీఎస్ చదివా. సోషల్ స్టడీస్‌కు సంబంధించిన అనుభవం, పరిజ్ఞానం అంతగా లేదు. చరిత్ర తెలియకుండా పుస్తకం ఎలా రాయాలని ఆలోచించా. పుస్తకాలు ఎక్కడ దొరికినా కొనేవాణ్ని. గొప్ప నాయకుల చరిత్రలు కూడా అభ్యసించడం మొదలుపెట్టాను. రాష్ట్ర విభజనకు ముందు చరిత్రేంటి అనే విషయాలు తెలుసుకున్నా. ప్రపంచ చరిత్ర రాయాలంటే చాలా విషయాలు తెలుసుకోవాల్సి వచ్చింది. చరిత్ర గతినే మార్చిన మహానుభావుల పాలనపై వివరాలను సేకరించానని వెంకటేశ్వరరావు వివరించారు.

# బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు

**మొదటి పేజీ తరువాయి...**

ఇస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించడానికి భాజపా, భారాస కలిసి పనిచేశాయన్నారు. పట్టభద్రు లకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా, భారాస రెండూ కలిసే కాంగ్రెస్‌ను ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఫలితాలపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'అభ్యర్థిని పెట్టకుండా భాజపాతో కలిసి భారాస కుమ్మక్కయ్యిందని అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకటే అని తేలిందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిద్దరు ఎవరికి ఓటేశారో చెప్పాలి. తక్కువ ఓట్లతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఈ ఓటమిపై సమీక్షించుకుంటామని అన్నారు. ఇదిలావుంటే అంబర్‌పేటలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. నియోజకవర్గంలో బాగ్ అంబర్‌పేట, నల్లకుంట, బర్కత్‌పురా ప్రాంతాల్లో రూ.4.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్, అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రోహిన్ రెడ్డి పలువురు నేతలు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు?బీఆర్ఎస్ పాలనలో రాష్టంలో ఆర్థిక విధ్వసం జరిగిందని అన్నారు. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించట్లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు కిషన్ రెడ్డి అడ్డొస్తున్నారని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# అడిగితే సలహాలు ఇస్తానన్న... జానారెడ్డి ఇంటికి సీఎం రేవంత్

**మొదటి పేజీ తరువాయి...**

ముందు సీఎం రేవంత్‌రెడ్డి జానారెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని శాలువా, ఫ్లవర్ బొకేతో మాజీ మంత్రి సత్కరించారు. అయితే, ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని నిన్న జానారెడ్డి అన్నారు. దీంతో జానారెడ్డికి ప్రభుత్వ ముఖ్య సలహాదారు పోస్టు ముఖ్యమంత్రి ఆఫర్ చేసినట్లు సమాచారం. గతంలో అనేక శాఖలకు మంత్రిగా పని చేసిన అనుభవం, పట్టుఉన్న జానారెడ్డితో సీఎం ఏం చర్చించారనేది ఆసక్తిగా మారింది. కాగా, జానారెడ్డి కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. తన ఇద్దరు కుమారులు చట్టసభలకు ఎన్నికయ్యారు. రఘువీర్‌రెడ్డి నల్లగొండ ఎంపీగా, జయవీర్‌రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా గెలిచారు. త్వరలో జరగబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీపై కూడా వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. నల్గొండ జిల్లాకు చెందిన ఓ సీనియర్ నేత పేరు ఎమ్మెల్సీ పదవికి జానారెడ్డి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. జానారెడ్డిపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపణలు చేస్తున్న క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి అత్యవసరంగా ఆయన నివాసానికి వెళ్లడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఉత్కంఠగా మారింది.

## బీజేపీ శ్రేణుల్లో

# కొత్త ఉత్సాహం

### రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబరాలు

**హైదరాబాద్ మార్చ్ 6 (నిఘా న్యూస్)** ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం నెలకొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ కనిపిస్తోంది. పార్టీ కార్యాలయం వద్ద గత రెండురోజులుగా సందడి వాతావరణం కనిపిస్తోంది. వచ్చిపోయే వారితో పాటు, ఒకరినొకరు అభినందనలు తెలుసుకుంటున్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోనూ ఇదే జోష్ చూపాలని పార్టీ నేతలు చర్చిస్తున్నారు. ఈ జోష్‌తోనే రాబోయే అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు. వచ్చే స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని యోచన చేస్తోంది. త్వరలోనే ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ప్రధాని మోదీతో సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సమన్వయం చేస్తున్నారు. ఇదిలావుంటే బీజేపీ కార్యాలయంలో రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబురాలు చేసుకున్నారు. కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా బీజేపీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ నేతల్లో సంబరాలు అంబరాన్నంటాయి. టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య ,పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు.తెలంగాణలో కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డిలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ.. 'బీజేపీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదలు. అభ్యర్థులకు అభినందనలు. ప్రజల మధ్య ఉంటూ వారి కోసం ఎంతో శ్రద్ధతో పనిచేస్తున్న బీజేపీ కార్యకర్తలను చూసి నేను చాలా గర్వపడుతున్నాను' అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# ఎమ్మెల్సీ కావాలని అడగబోను

### కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్ మార్చ్ 6 (నిఘా న్యూస్)** తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కావాలని దేబురించే పరిస్థితి తనకు లేదన్నారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో మీడియా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు.2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్‌కు స్వయంగా చెప్పాలని ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌కు రంజాన్ గిఫ్ట్

**మొదటి పేజీ తరువాయి...**

పేర్కొన్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే, హిందూ సమాజమంతా కాంగ్రెస్‌ను ఓడించి ఆ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఎలక్షన్స్‌లో గెలిచేందుకు నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని హెచ్చరించారు. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, తదితరులతో కలిసి బండి సంజయ్ సంబురాలు జరుపుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయమని, 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతో పాటు నిన్న టీచర్స్ ఎమ్మెల్సీ, ఇయాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించామని తెలిపారు.

### బీఆర్ఎస్ మద్దతివ్వడంతోనే మూడోస్థానానికి హరికృష్ణ

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నోట్ల సంచులు ఓడిపోయాయని, ఓటర్లే గెలిచారని బండి సంజయ్ అన్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తున్నదని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీని నేను ప్రశ్నిస్తున్నా, ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా బీజేపీయే గెలిచింది. దీనికేం సమాధానం చెబుతారని అన్నారు. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ రెండో స్థానంలో ఉంటారని తాము భావించామని చెప్పారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు మద్దతివ్వడంతో గ్రాడ్యుయేట్లు ఆయనను మూడోస్థానానికి పరిమితం చేశారని అన్నారు.

# మూడు దశాబ్దాల తరవాత... ఒకే వేదికపై తోడళ్లుల్లు

**విశాఖపట్నం మార్చి 6(నిఘా న్యూస్)** తోడల్లుళ్లు సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు దాదాపు 3 దశాబ్దాల తర్వాత ఒకే వేదికపైకి వచ్చారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో జరిగింది. దీనికి సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడిన అనంతరం చంద్రబాబు ఆయన్ను అభినందిస్తూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. చంద్రబాబు, దగ్గుబాటి కొన్నేళ్లుగా కుటుంబ కార్యక్రమాల్లో కలుస్తున్నా, ఇద్దరూ ఒకే బహిరంగ వేదికపైకి రావడం 30 ఏళ్లలో ఇదే మొదటిసారి కావడం విశేషం.

# తోడల్లుడిలో ఇంత డెప్త్ ఉందనుకోలేదు

**విశాఖపట్నం మార్చి 6(నిఘా న్యూస్)** మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తారని.. ఆయన పుస్తకం రాస్తారని ఎప్పుడూ అనుకోలేదని, వెంకటేశ్వరరావులో ఇంత డెప్త్ ఉందని తెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు , మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపి శ్రీభరత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ దగ్గుబాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి అని, వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందు పరిచారు. ఎన్టీఆర్ అప్పజెప్పిన బాధ్యతలు నెరవేర్చేవాళ్లమి చెప్పారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. కలిసి 40 ఏళ్లు ఉన్నామని.. ఆయనలో ఇంత డెప్త్ ఉందని పుస్తకం రాస్తారని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక డాక్టరని, ఆయన లైఫ్‌ను చాలా బాగా గడుపుతారని, ఆయన డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా సీనిమాలు తీశారని ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రిగా పనిచేశారని, ఒకసారి లోక్ సభ, మరోకసారి రాజ్యసభ మెంబర్‌గా ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు ఆయన ఐదు పుస్తకాలు రాశారన్నారు. మొదటిది 'చరిత్రలో కొన్ని నిజాలు' రాష్ట్ర విభజన జరిగిన తర్వాత వేర్పాటు వాదం ఎందుకొచ్చింది' పుస్తకం రాశారని.. మూడో పుస్తకం.. 'ప్రపంచ తత్వం నాయకత్వం' రాశారన్నారు. నాలుగోది.. 'ప్రపంచ దేశాలు పాలనా వ్యవస్థలపై రాశారు. ఇప్పుడు 'ప్రపంచ చరిత్ర' ఆది నుంచి నేటి వరకు పుస్తకం రాశారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడిరదని చంద్రబాబు అన్నారు. తెలుగులో దగ్గుబాటి రాసిన ప్రపంచ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని, ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు. భారత దేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని.. అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు. విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడిరదని చంద్రబాబు అన్నారు. తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని, ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు. భారత దేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని,అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు.



నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా రామ్ లాల్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

– నారాయణపేట, మార్చ్ 6 (నిఘా న్యూస్):

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్




**రాజేంద్రనగర్, మార్చి 6(నిఘా న్యూస్):** ఆటో డ్రైవర్లు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలిగించకుండ తమ ఆటోలను తోలుకోవాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆరాంఘర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా ఆటోలను నిలిపి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఆటో డ్రైవర్ లు యూనిఫామ్ తప్పని సరిగా ధరించాలని సూచించారు. సరైన పత్రాలను తమ దగ్గర ఉంచులోవాలని, నాలుగు దిక్కుల ఆటోకు రిజిస్ట్రేషన్ నంబర్ ఉండేలా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగించకుండా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాపూర్ మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా నజ్మా బేగం



**మల్లాపూర్, మార్చి 6 (నిఘా న్యూస్):** మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సునీత రావు సూచనల మేరకు మహిళా కాంగ్రెస్ అత్యధిక సభ్యత్వ నమోదు చేసినందుకు మల్లాపూర్ 5వ డివిజన్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నజ్మా బేగం ను మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ నియమించారు. గురువారం నియామక పత్రాన్ని నజ్మా బేగంకు, రాజనోళ్ల లక్ష్మి అందించారు. ఈ సందర్భంగా నజ్మా బేగం మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు చేసినందుకు నన్ను పార్టీ గుర్తించి ప్రధాన కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పదవి రావడానికి తనకు సహకరించిన గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, మల్లాపూర్ డివిజన్ నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ప్రతిష్ట కోసం శాయశక్తుల కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా తన వంతు కార్యక్రమాలు చేపడతానన్నారు.

## మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం



**ఉప్పల్, మార్చి 6 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ ఐదవ డివిజన్ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ కమిటీ ప్రతినిధులకు నియామక పత్రాలను అందజేశారు. జనరల్ సెక్రటరీగా గడ్డం వినేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ గా రాకేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పర్వీస్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ నూతనంగా నియమింపబడిన మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు పార్టీ ప్రతిష్ఠత కోసం పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు చేరేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్ గౌడ్, అఖిల్, రేవంత్, రాకేష్, మణిదీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన కురుమ సంఘం నేతలు

నారాయణఖేడ్, మార్చ్ 6 (నిఘా న్యూస్) సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలానికి చెందిన కురుమ సంఘం నాయకులు నారాయణఖేడ్ కు బదిలీపై వచ్చిన నూతన ఎస్సై శ్రీశైలంను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కురుమ సంఘం అధ్యక్షులు గడ్డ మీది పోచయ్య ఉప అధ్యక్షులు లింగం పెద్దన్న గారి బీరుగొండ తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ గంజాయిని తరిమి కొడదాం

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**పెబ్బేరు, మార్చి 6 (నిఘా న్యూస్):** డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. అంతర్జాతీయ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై,గంజాయి, డ్రగ్స్,ప్రమాదకర డ్రైవింగ్‌పై గురువారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే వెంటనే తమ పరిధిలోని పీఎస్‌లో కానీ, జిల్లా డ్రగ్ కంట్రోల్ నంబర్ కు సమాచారం అందించాలని సూచించారు. తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రమ్ హోం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ, కొన్నిసార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు. అట్టి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్ స్టేషన్ ని సంప్రదించమని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలియజేశారు. నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని, మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకోకూడదని, ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప, మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినిలు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయక పోవడం మంచిదని, అపరిచిత వ్యక్తులను ఫేస్ బుక్‌లో గాని, ఇన్స్టాగ్రామ్‌లో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్‌లను అటెండ్ చేయకూడదని, అదేవిధంగా విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు మొదట డబ్బు ఆశ చూపి, తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరించి, తద్వారా మన బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని విద్యార్థులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్, మద్యం అలవాటు చేసుకోరాదని చెప్పారు. చెడు అలవాట్లు వాడకుండా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని చెప్పారు. చిన్న చిన్న పిల్లలు గంజాయికి అలవాటు పడి బానిసలుగా మారుతున్నారని, అది మనుషుల జీవితాలనే నాశనం చేస్తుందని, చట్టరీత్యా నేరమని చెప్పారు. అలా ఎవరైనా గంజాయి తాగుతున్నట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. 18సం,లు దాటిన వారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వెహికిల్స్ నడపాలని, ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, చట్టరీత్యా అది నేరమని, ప్రమాదాలు జరిగితే కుటుంబాలే రోడ్డున పడే అవకాశం ఉంటుంది కనుక వెహికిల్స్ నడిపేవారు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంవీఐ, వాసుదేవరావు, పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి, ఎంఈవో జయరాములు, కౌన్సిల్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరంతా ఒకేసారి దోమల మందు పిచికారి



**పెదపూడి, మార్చి 6 (నిఘా న్యూస్):** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పెదపూడి గ్రామంలో పెదపూడి గ్రామపంచాయతీ గురువారం గ్రామ పెద్దలు పుట్ట గంగాధర్ చౌదరి ఆరుమిల్లి అమ్మన్న సూచించారు. చౌదరి సూచనపై గ్రామమంతా ఒకేసారి ప్రత్యేక ఫార్ములాతో కూడిన దోమల మందు పిచికారి చేయించుటకు పంచాయతీ కార్యదర్శి ఉషారాణి ఆధ్వర్యంలో పిచికారి టీములను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టీంకి సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, అగ్రికల్చరల్, అసిస్టెంట్లు కూడా ఎనిమిది టీంలుగా ఏర్పడ్డారు. పంచాయతీలు విస్తరణ అధికారి ఎం ఎస్ ఎన్ రెడ్డి పర్యవేక్షణలో దోమల నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదపూడి గ్రామంలో ఒకేసారి మొత్తం గ్రామమంతా ప్రత్యేక పార్ములా దోమల మందు పిచికారి చేయించారు. ఇందువల్ల ఏదైనా ఒక ప్రాంతంలో దోమల మందు చల్లించకపోతే అక్కడ నుండే దోమల ఉత్పత్తి జరిగి గ్రామం అంతా విస్తరించవచ్చని అందుకే ఒకేసారి అన్ని టీములతో గ్రామమంతా మలాదియాన్ నువాన్, డీజిల్ ఫినాయిల్ కలిపిన మిశ్రమంతో దోమలను నిర్మూలించడం జరుగుతుందని ప్రతి గ్రామంలో ఇదే విధంగా దోమలను నివారించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రస్తుతం 11 గ్రామాల వరకు పూర్తయినవని ఈవోపీఆర్డి తెలిపారు.

## పుప్పాలగూడలో బిఆర్ఎస్ పాదయాత్ర

### ప్రజా సమస్యలపై వివరాలు సేకరించిన సీతారాం ధూళిపాల



**రాజేంద్రనగర్, మార్చి 6(నిఘా న్యూస్):** స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసమే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,సీతారాం ధూళిపాల అన్నారు. పుప్పాలగూడ సాయి గౌతమ్ నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారాం దూళిపాల మాట్లాడుతూ.. చెత్త చెదారంతో నిండి ఉన్న ముష్కీమ్ చెరువు వలన దోమల బెడద ఎక్కువైందని దీంతో పిల్లలు వృద్ధులు అనారోగ్య భారిన పడుతున్నారని అన్నారు. అలాగే కొందరు బోర్ల ద్వార నీటిని తోడి ట్యాంకర్ల ద్వార అమ్ముకుంటున్నారని,దీంతో భూగర్భ జలాలు అడగంటి పోతున్నాయని అన్నారు. అనుమతులు లేకుండ నీటిని తోడి అమ్ముకుంటున్న వారి పై చర్యలు తీసుకోవాలని అన్నారు. అస్తమానం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో వేసవిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున విద్యుత్ సరఫరాలో ఎలాంటి కోతలు లేకుండ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. వీధి కుక్కల భయంతో ప్రజలు బయటకు రావాలంటేనే తీవ్ర భయబ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. హోటల్ నిర్వాహకులు వదిలే వ్యర్థాల వలన డ్రైనేజీ వ్యవస్థ పేరుకు పోయి దుర్వాసన వెదజల్లుతుందని వారిపై కూడ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాథ్ రెడ్డి, యాలాల కిరణ్, భానుచందర్, కందాట ప్రవీణ్, బోడ్డు శ్రీధర్, సుమనళిని, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### భూ సమస్యలపై పోరాడేందుకు...

## ప్రతి గ్రామంలో పేదల ఐక్య వేదికలు






### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు

**బద్వేలు, మార్చి 6 (నిఘా న్యూస్):** బద్వేలులోని ఎన్జీవో హోమ్ నందు సిపిఎం కార్యదర్శి కే.శ్రీను అధ్యక్షతన బ్రహ్మంగారి మఠం మండల భూ భధితుల – వలసల నివారణ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలోని 15 గ్రామాల్లో, బ్రహ్మంగారి మఠం మండలంలోని 5 గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములకు, స్థానిక గ్రామాలలోని భూమిలేని నిరుపేదలు భూ దరఖాస్తులు పెట్టించడం జరుగుతుందని తెలిపారు. భూమిలో ఎర్రజెండాలు నాటి భూమి దున్ని చదును చేస్తారని, ప్రభుత్వాలు, పాలకులు, ఉద్యోగులు గ్రామీణ నిరుపేదల భూ దరఖాస్తులను పరిశీలించి, వారికి డీకేటి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి చంద్రబాబు ప్రభుత్వం కూడ గలుపుకొని గత 74 సంవత్సరాలుగా ప్రభుత్వాలతో పాలకులతో పోరాడి సాధించుకున్న పేదల అనుకూల ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ఆధునిక భూస్వామ్య వ్యవస్థను సెజ్ ల పేరుతో తెస్తున్నారని దీనిని గ్రామీణ నిరుపేదలందరూ ఐక్యంగా ప్రతిఘ టించాలన్నారు. ప్రభుత్వ భూముల్లో దళితులు పదుల, వందల సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ అనుభవించుకుంటూ ఫైర్లు పెట్టుకుంటున్నారని, వారికి సాగు పట్టా గాని, డీకేటి పట్టా గాని ఇవ్వడం లేదని, ఇప్పుడు ఆ భూములన్నీ గ్రామీణ ధనిక పెత్తందారి వర్గాలు ఆన్లైన్లో అనర్హుల పేర్లను చేర్చుకుంటున్నారని దీనిని టిడిపి బాబు ప్రభుత్వం అడ్డుకోకపోతే , గ్రామ గ్రామాన లడాయి మొదలవుతుందని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో పేదల ఐక్యవేదికలు ఏర్పాటు చేసి "సామాజిక న్యాయం కోసం" పోరాటాలు ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా, సిపిఎం బద్వేల్ రూరల్ మండల కార్యదర్శి జి.వెంకటేష్, అట్లూరు మండల కార్యదర్శి ఈ.రమణయ్య, బ్రహ్మంగారి మఠం మండల కార్యదర్శి జి.సునీల్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎన్.వీరయ్య, ఎస్ గురయ్య, నరసింహులు, ఆర్ ఓబయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని, బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల భూపాధితులు, వలస కార్మికులు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవతలగుట్టలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

### శ్రీలక్ష్మీనరసింహ స్వామికి విశేష పూజలు ధాన్యాధివాసం



**బొల్లారం, మార్చి 6 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బొల్లారంలోని దేవతలగుట్టపై విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి క్షీరాధివాసం జలాధివాసం, ధాన్యాధివాసం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో వేదమంత్రాల నడుమ హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య, ఉపాధ్యక్షుడు గోపితోపాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో... కేసులను రాజీ చేసుకుని ప్రశాంత జీవనం గడపండి

### నారాయణపేట సిఐ శివశంకర్ విజ్ఞప్తి



**నారాయణపేట, మార్చ్ 6 (నిఘా న్యూస్):** జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులను క్లోజ్ చేసుకుని ప్రశాంత జీవనం గడపాలని నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ బాధితులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్‌లో రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు ఉన్నాయని వివరించారు. ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని నారాయణపేట సర్కిల్ పరిధిలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని సీఐ తెలిపారు.

## నిర్వహణ శాస్త్రంతో ఉపాధి అవకాశాలపై సదస్సు

### కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించిన డిగ్రీ విద్యార్థులు




**ఉప్పల్, మార్చ్ 6(నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ, బికాం లకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు విశ్వవిద్యాలయ ప్రాంగణం లోని రాజనీతి శాస్త్ర, అర్థశాస్త్ర, చరిత్ర, సామాజిక శాస్త్ర విభాగం, వాణిజ్య, నిర్వహణ శాస్త్ర విభాగం ఆచార్యులు, పరిశోధక విద్యార్థులతో మమేకమయ్యారు. ఆయా విషయాలలో ఇటీవలి పరిశోధనల తీరును గురించి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయ గ్రంథాలయంని సందర్శించారు. పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా నిర్వహణా శాస్త్ర ఆచార్యులు పి. రాజశేఖర్ "నిర్వహణ శాస్త్రంతో ఉపాధి అవకాశాలు" అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేశారు. విద్యార్థులకి ఎంకాం, ఎంబిఏ లతో కెరియర్ ఎలా ఉంటుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.సిహెచ్ సత్యనారాయణ డా.ఎన్ రాజశ్రీ పి.విజయ్ కుమార్ పి.వెంకటేశ్వర్లు అధ్యాపకులు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి లక్ష విరాళం

**బాలాపూర్, మార్చ్ 6 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీచర్స్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి (శ్రీ భవానీ రామలింగేశ్వర సహిత అభయ అయ్యప్ప స్వామి) ఆలయానికి నండిహిల్స్ కు చెందిన రామిడి నర్సిరెడ్డి ఒక లక్ష రూపాయల విరాళం ప్రకటించి ముందస్తుగా యాభైవేల రూపాయలు ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ నిర్మాణానికి ఎవరైనా దాతలు ఉంటే ముందుకురావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## మైసమ్మ దేవాలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట

**ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**



**రామంతపూర్, మార్చి 6 (నిఘా న్యూస్):** రామంతపూర్ మెయిన్ రోడ్ లో గల శ్రీ శ్రీ శ్రీ కట్టమైసమ్మ తల్లి దేవాలయంలో గురువారం విఘ్నేశ్వర స్వామి, నందీశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, కాశీ విశ్వనాథ్ స్వామి, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి ఆలయ కమిటీ చైర్మన్ బండారు వెంకట్రావు, బిజెపి నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ కోసం స్థలం పరిశీలన

**ఎస్ఇఓ సురేంద్ర నాయుడు**



**చంద్రగిరి, మార్చి6 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో పాకాల మండలం మొగరాల పంచాయతీ లోని వర్షాప్ సమీపంలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ కోసం స్థలం గురువారం ఎస్.ఇ.ఓ సురేంద్ర నాయుడు స్థలం పరిశీలించారు. 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు స్థలం పరిశీలించి, ఆమోదం తెలిపారు.కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఈఇ చిన్నారెడ్డి, బాలాజీ, పాకాల డి.ఈ.ఇ జీవన్ కుమార్ రెడ్డి,భాస్కర్ నాయుడు,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్నదానం




**శ్రీకాళహస్తి, మార్చి 6 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం 34వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు రవి, చిట్టిబాబు, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, చిట్టిబాబు, దినేష్, వెంకటరమణ యాదవ్, తేజ, ఉదయ్, ప్రదీప్ కుమార్, వెంకటేష్,మనీ,ముని చంద్ర, యాసిన్ భాష, శీను, హేమంత్ కుమార్, ముని కుమార్ , చందు యాదవ్, సాయి, ప్రేమ్, చందు, మహేష్, ముని రాజా, రాజా. వీర మహిళలు, కవిత ,శారద, గాయత్రి, బత్తేమ్మ, సుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి బహుకరణ




**ధర్మపురి మార్చి 6(నిఘా న్యూస్)** నియోజకవర్గంలోని ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకుడు బెల్లాల సతీష్ తన జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సవరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోల అజయ్,వీరమల్ల నరేందర్, గుండ అనిల్ పాల్గొన్నారు.

## రైతుల భూములతో...
# ఓటేరు భూములకు సంబంధం లేదు

**శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు**



**శ్రీకాళహస్తి, మార్చి 6 (నిఘా న్యూస్):** తిరుపతి ఓటేరు చెరువుకు, శ్రీకాళహస్తి రైతులకు ఉన్న భూమిలు వేరు వేరుని రైతులు చెరువును ఆక్రమించు కోలేదని ఓటేరు చెరువును కాపాడుకుంటూ రైతులకు అన్యాయం జరగకుండా వారు కొనుగోలు చేసిన భూమిపై ఎలాంటి అసత్యాలు అబాండాలు వేయవద్దని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు కోరారు. మాపై తిరుపతి సిపిఎం, సిపిఐ నాయకులు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వారి అనుచరులు అబాండాలు వేయడం సరికాదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా వ్యవ హరించడం తగదన్నారు. శ్రీకాళహస్తిలో ఎస్సీవీ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం నాయకులు నాగరాజు, సిపిఐ నాయకులు మురళి రైతులు భూములపై, తనపై ఆరోపణలు చేయడాన్ని ఎస్సి వి నాయుడు తీవ్రంగా ఖండించారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా వ్యవ హరించడం తగదన్నారు. సర్వే నెంబర్ 376 లో 12 ఎకరాలు 45 సెంట్లు ఓటేరు చెరువు. సర్వే నెంబర్ 370 లో 6 ఎకరాలు 70 సెంట్లు కసిం కాలువ. సర్వే నెంబర్ 377లో 17 ఎకరాల 18 సెంట్లు రైతుల భూములు ఉందని తెలిపారు. చెరువు భూములు వేరే. రైతులు భూములు వేరే అని వివరించారు. 1906 సంవత్సరంలో బ్రిటిష్ వారు తయారు చేసిన ఏ రిజిస్టర్ రిజిస్ట్రీ ఆఫ్ హోల్డింగ్ లో నమోదయినట్లు, ఇది పుంజు భూమిగా నమోదయిందని తెలిపారు. 1906సంవత్సరం నాటి రికార్డును ఎవరూ తారుమారు చేయలేరని స్పష్టం చేశారు. రైతులు కొన్న భూములు సర్వే నెంబర్ 377లో ఉన్నదని, ఈ భూమిపై ఆరోపణలు చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు కానీ, వెనక ఉండి దుష్ప్రచారం చేయిస్తున్న వైయస్సార్ పార్టీ నాయకులు వాస్తవాలు గ్రహించాలని కోరారు. రికార్డులు పరిశీలించి ఏది చెరువు, ఏది పుంజి భూమి తెలుసు కోవాలన్నారు. శ్రీకాళహస్తి చెందిన రైతులు సర్వే నెంబర్ 377 లో భూమిని కొనుగోలు చేసిన 17ఎకరాలు 18 సెంట్లు భూమికి సంబంధించి 2004 సంవత్సరంలో ప్రభుత్వం తిరుపతి కోర్టులో అప్పీల్ వేయగా, 2005 సంవత్సరంలో కేసు డిస్మిస్ అయిందని, మరోసారి కూడా తిరుపతి కోర్టులో కేసు డిస్మిస్ అయినట్లు తెలిపారు. తిరిగి ప్రభుత్వం 2006 సంవత్సరంలో హైకోర్టులో వేయగా 2013 సంవత్సరంలో హైకోర్టు కేసును డిస్పోస్ చేస్తూ రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. అది చెరువు భూమి అయి ఉంటే నేషనల్ హైవే వారు చెరువులో రోడ్డు వేస్తారా, ఎక్కడైనా చెరువులో రోడ్డు వేయాల్సి వస్తే పిల్లర్స్ వేసి కింద నీటి నిల్వకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వంతెన ఏర్పాటు చేస్తారని, అలా కాకుండా రోడ్డు నిర్మాణం చేశారంటే అది పక్కా రైతు భూములే కనుక రోడ్డు వేశారని గుర్తు చేశారు. ఎవరికైనా ఎలాంటి అనుమానాలు ఉన్న రికార్డులు పరిశీలించు కోవచ్చు అని స్పష్టం చేశారు. రెవిన్యూకు సంబంధించి అత్యున్నతమైన భూ రికార్డు 1906 సంవత్సరంలో బ్రిటిష్ నాటి ఏ వన్ రికార్డులో నాడు పుంజు భూమిగా నమోదు అయి ఉందని, అది తమ రైతులు కొన్నారు అని,చెరువును ఆక్రమించుకో లేదని స్పష్టం చేశారు. ఓటేరు చెరువును కాపాడుకుందామని, చెరువు పరిధిలో లేని రైతుల భూములపై విష ప్రచారాలు మానండని కోరారు. ఈ సమావేశంలో స్కిట్ మాజీ చైర్మన్ వంజవాకం గురుదశరథన్, టిడిపి నాయకులు సత్రవాడ ప్రవీణ్, అంజూరు రఘురాం, గోగినేని భాస్కర్ నాయుడు, స్వామి, మేకల జయరాం, అంజూరు సుధాకర్, కిషోర్, సర్పంచ్ బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ హరి నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరంలో బిజెపి సంబరాలు



**మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్**

**గన్నేరువరం, మార్చి 6 (నిఘా న్యూస్):** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు మార్పుకు సంకేతమని, రాబోయేది బీజేపీ రాజ్యమేనని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు. గురువారం బీజేపీ అభ్యర్థుల గెలుపుపై మండల కేంద్రంలో నికేష్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదన్నారు. ప్రభుత్వం పై ఉన్న ప్రజావ్యతిరేకతతోనే బీజేపీకి మద్దతిచ్చారని, ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డబ్బులతో ఓటర్లను ప్రలోభ పెట్టినా, ఓటుకు రూ. 5వేలు పంచినా జనం నమ్మలేదని, దేశం కోసం ధర్మం కోసం పనిచేసినా బీజేపీ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, జనం మరోసారి రుజువు చేశారని నికేష్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ బలోపేతమవుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ పార్టీ విజయం సాధిస్తుందని, ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ హవా కొనసాగుతోందని, మోడీ నాయకత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని, ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి గుంటుక శంకర్ సామ రాజిరెడ్డి, బోడా భాస్కర్ రెడ్డి పుల్లల రాము, బండి తిరుపతి పాల్గొన్నారు.

## అర్ధాంతరంగా నిలిచిన...
# అభివృద్ధి పనులను పూర్తిచేయాలి

**మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ నాయకుల వినతి**



**బాలాపూర్, మార్చ్ 6 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలో అర్ధాంతరంగా ఆగిపోయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సు యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇంచార్జీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలకు వచ్చిన మంత్రిని కలిశారు. నియోజకవర్గంలో పలు ప్రదేశాలలో అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్ల నిర్మాణం, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు, మహేశ్వరం మండలం ఎండితండాలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని కోరినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్నింగని జంగయ్య, మహేశ్వరం నియోజవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ భాను ప్రసాద్, మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరు రాజు, తుక్కుగూడ మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజు, నాదర్గుల్ సోషల్ మీడియా ఇంచార్జ్ బంగారు మురళి తదితరులు పాల్గొన్నారు.

## గోల్నాకవాసులకు... శాపంగా మారిన ఫ్లైఓవర్ నిర్మాణం






- చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ జామ్
- ట్రాఫిక్ పోలీసుల అనాలోచిత నిర్ణయాలతో ఇబ్బంది
- చే నెంబర్-గోల్నాక రూట్‌లో సర్వీస్ రోడ్డును అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి

**అంబర్‌పేట, మార్చ్ 6(నిఘా న్యూస్):** అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణం గోల్నాక ప్రాంతవాసులకు శాపంగా మారింది. ట్రాఫిక్ రాకపోకలు సవ్యంగా సాగేందుకుగాను వీలుగా గోల్నాక నుండి అంబర్ పేట వరకు నేషనల్ హైవే అథారిటీ ఈ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టింది. అయితే ఫ్లైఓవర్ కింది భాగంలో చే నంబర్ నుండి గోల్నాక వైపుకు వెళ్లేందుకుగాను అధికారులు సర్వీస్ రోడ్డును అభివృద్ధి చేయలేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల అధికారులు ఫ్లైఓవర్ పై నుండి వాహనాల రాకపోకలకు అనుమతించారు.అప్పటినుండి గోల్నాక వాసులకు ట్రాఫిక్ కష్టాలు వచ్చి పడ్డాయి. సర్వీస్ రోడ్డు లేకపోవడం నాలుగు వైపుల నుండి భారీగా వాహనాలు వస్తుండడంతో గోల్నాక చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఈ చౌరస్తాలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడుతూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. రద్దీ వేళల్లో ఈ చౌరస్తా దాటాలంటే దాదాపు 15నిమిషాల సమయం పడుతుందని వాహన దారులు వాపోతున్నారు. చౌరస్తాలో ట్రాఫిక్ రాకపోకలను నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. సర్వీస్ రోడ్ లేకపోవడంతో రాంగ్ సైడ్ లో వస్తున్న వాహనాల ఫోటోలు తీయడానికి ప్రాధాన్యతాన్నిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణను గాలికి వదిలేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా గురువారం మధ్యాహ్నం గోల్నాక చౌరస్తా నుండి కాచిగూడ కమేలా వైపుకు వెళ్లే వాహనాల రాకపోకలను నిలిపివేస్తూ ట్రాఫిక్ పోలీసులు బారికేడ్లను అడ్డుగా పెట్టారు. దీంతో తాము కాచిగూడకు ఎలా వెళ్లాలంటూ వాహనదారులు , స్థానిక ప్రజలు ట్రాఫిక్ పోలీసులతో గొడవకు దిగారు. వాహనదారుల నుంచి నిరసన వ్యక్తం కావడంతో పోలీసులు బ్యారికెట్లను తొలగించారు.

## సుజాతనగర్‌లో ఇంటర్ కళాశాలకు అనుమతులు

**కూనంనేని కృషిని అభినందించిన మండల ప్రజలు**



**సుజాతనగర్, మర్చి 6(నిఘా న్యూస్):** సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ పడింది.పదో తరగతి విద్య అనంతరం మండలంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు సుదూరంలోని కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లోని జూనియర్ కళాశాల్లో చేరి ఇబ్బందులు పడే పరిస్థితులు, ఆర్థికంగా నష్టపోతుండటంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కృషిని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, సంబంధిత మంత్రులు, ఇంటర్మీడియట్ విద్య అధికారులను సంప్రదించి వత్తిడి తేవడంతో కళాశాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల కళాశాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాలని ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ నుంచి ఉన్నత విద్య ప్రిన్సిపాల్ సెక్రటరీ లేక రాశారు. దింతో ఎమ్మెల్యే కూనంనేని కృషి ఫలించినట్లైంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సుముఖత వ్యక్తం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మేడ్చల్‌లో బీజేపీ నేతల సంబరాలు



**మేడ్చల్, మార్చి 6(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షురాలు జల్లి శైలజ ఆధ్వర్యంలో ఎంఎల్సీ ఎన్నికలలో గెలిచి నందుకు గెలుపు సంబరాలు మేడ్చల్ పట్టణంలో గెలుపు సంబరాలను ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలో వివేకానంద విగ్రహం దగ్గర బీజేపీ నాయకులు రాష్ట్రంలో రెండు ఎంఎల్సీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పటాకులు కాల్చి అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇప్పుడు అమలు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో సరైన అవగాహన లేని నాయకుల వలన ప్రజలకు ప్రయోజనం లేదని మండిపడ్డారు. అందుకే దేశంలో బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న పథకాలను చూసి బీజేపీ పార్టీని గెలిపిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎక్కల దేవి శ్రీశైలం యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకెట్ ప్రేమ్ దాస్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగం అర్జున్, మైసూర్ రాజు, శ్రీనివాస్ గౌడ్, చీర్ల సత్యనారాయణ, రాఘవరెడ్డి ,వంశీ మంజరి, నర్సింగ్, అవినాష్ చారి, గౌలికర్ మహేష్ ,వంశి రెడ్డి, బిక్షపతి ముదిరాజ్, ఎం మహేందర్ యాదవ్, ఉసిరి గారి బాబు, వెంకటేష్ ,జాకట బాబు రాజ్, పురుషోత్తం, వెంకటేష్, పుష్ప మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి**



**మేడ్చల్, మార్చి 6(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం సోమారం గ్రామంలో గురువారం జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని అమ్మ వారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ అమ్మవారి కృపా కటాక్షాల చేత ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆలయ నిర్వాహకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కిరాణం వ్యాపారి లాల్ సింగ్‌ను పరామర్శించిన జిల్లా ఎస్పీ



**పెబ్బేరు, మార్చి 6 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని జ్యోతి కిరాణం వ్యాపారి లాల్ సింగ్ గత కొద్ది నెలలుగా షుగర్ వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్లో చేరగా, వ్యాధి తీవ్రతరం కావడంతో కాలు తీసివేశారు. ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న లాల్ సింగ్‌ను గురువారం పెబ్బేరుకు వచ్చిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరామర్శించారు. డాక్టర్లు తప్పుడు రిపోర్టులు ఇచ్చి నమ్మించి కాలును తీసివేశారని, డాక్టర్ల నిర్వాకంతో ఏ పని చేయ లేకుండా నా పరిస్థితి చాలా దారుణంగా మారిందని లాల్ సింగ్ తన గొడును ఎస్పీకి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ లాల్ సింగ్ తనకు ఎన్నో సంవత్సరాలుగా ఫ్యామిలీ మెంబర్ గా ఉన్నాడని, తనకు ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరమని అన్నారు.అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముచ్చటగా మాట్లాడే లాల్ సింగ్ లాంటి మంచి వ్యక్తికి ఇలా జరగడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేవద్దని, ట్రీట్ మెంట్ తీసుకొని త్వరగా కోలుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.




## బాలికల పాఠశాలకు నాప్కిన్ డిస్పోజబుల్ మిషిన్ అందజేత

**నిజాంపేట్, మార్చ్ 6 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ ఎందు పూర్తి స్థాయిలో బాలికలే కావున వారికి అందరికీ ఉపయోగపడే సానిటరీ నాప్కిన్ డిస్పోజల్ మిషను నిజాంపేట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున రిజిస్టర్ పాఠశాలకు బహూకరించిన నిజాంపేట్ బ్యాంక్ మేనేజర్ సురేష్. వారితోపాటు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, వార్డెన్ దుర్గా దేవి అఖిల్ స్కూల్ యజమాన్యం, గోపాల్, శ్రీనివాస్ సెట్, అంజయ్య, వారిస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలను కలిసిన క్రిస్టియన్ సంఘం సభ్యులు



**నాగారం, మార్చి 6 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీలో నూతనంగా ఆవిర్భవించిన నాగారం ఓల్డ్ విలేజ్ డివిజన్ పాస్టర్స్ ఫెలోషిఫ్ కమిటీ సభ్యులు, నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి నూతన కమిటీని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులు, క్రైస్తవ సంఘాల సంక్షేమం కోసం ఈ కమిటీ నీ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషం రాబోయే రోజుల్లో నా వంతు సాయం అన్నివేళలా ఉంటుందని తెలియజేశారు. సమాజ కోసం పాటుపడే నాయకులు ఇలాంటి వ్యక్తులు కావాలని, సమాజ శ్రేయస్సు కోరే వ్యక్తులు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బి.ఇజ్రాయిల్, వైస్ ప్రెసిడెంట్ కే శాంసన్, జనరల్ సెక్రెటరీ కె రాజేష్, జాయింట్ సెక్రెటరీ ఏ నరేష్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ జేమ్స్ రతన్, శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

## దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా భవాని



**దమ్మపేట, మార్చి 6 (నిఘా న్యూస్):** తెలంగాణ హైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా బి.భవాని నియమితులయ్యారు. కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.సాయి శ్రీ సమక్షంలో గురువారం దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా భవాని బాధ్యతలు స్వీకరించారు.ఆమె 2014లో జూనియర్ సివిల్ జడ్జిగా కల్వకుర్తి కోర్టు, అచ్చంపేట ఇన్చార్జి జడ్జిగా, రంగారెడ్డి జిల్లా కూకట్ పల్లిలో పనిచేశారు.

## కొత్తమామిళ్లవారి గూడెం కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**అశ్వారావుపేట మార్చి 6 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండల కొత్తమామిళ్ల వారిగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఈస్టిని కనకం, ఉపాధ్యక్షుడిగా నరెడ్ల మహేశ్వర రావు, కార్యదర్శిగా వీర్నాల ఉమను ఎన్నుకున్నట్లు నేతలు చెప్పారు. పార్టీ అభివృద్ధి కోసం పాటుపడు తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## ఎంపీపీ పాఠశాలో స్వయం పరిపాలన దినోత్సవం



**నిజాంపేట్, మార్చ్ 6 (నిఘా న్యూస్):** నిజాంపేట్ నందు జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి,బోధనను పాఠశాల కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా నీలిమ, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా కావేరి, వైష్ణవి, అఖిల, కార్తీక్, గణేష్ బాలకృష్ణ తదితరులు తమ పాత్రను పోషించారు. పీఈటీలుగా వసంత్ మరియు హరి సింగ్ తమ బాధ్యతలను నిర్వహించారు.వీరి బోధనను పాఠశాల నిర్వహణను డీఈవోగా వ్యవహరించిన పవన్ కుమార్, ఎంఈఓగా వ్యవహరించిన అజయ్ కుమార్ పరిశీలించారు. బోధన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు గోవింద్ అంజయ్య వసుంధర సరళ స్వప్న, కౌసల్య సుప్రజ గార్లు పాల్గొన్నారు.

# డిసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం



### హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచడానికి ప్రభుత్వం కృషి
### క్రిమినల్స్ పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలి
### హాజరైన వి.హనుమంతరావు ఎమ్మెల్యే కాలేరు

**హైదరాబాద్, మార్చ్ 6(నిఘా న్యూస్):** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అలాగే గతంలోలా కాకుండా పోలీసులు, వారి కుటుంబాల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అంబర్ పేట సెంట్రల్ పోలీస్ లైన్స్ లో నూతనంగా నిర్మించిన ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయాన్ని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తో కలిసి గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామిని నూతన కార్యాలయంలో మంత్రి కూర్చోబెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డీసీపీ కార్యాలయంలో ఇంకా పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తామని తెలిపారు. అంబర్ పేటలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కట్టించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే స్థలం చూపించాలన్నారు. నియోజకవర్గంలో నాలుగు ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని మంత్రి చెప్పారు. ఎడ్యుకేషన్, మెడికల్ హబ్ గా హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొన్నారు. క్రిమినల్స్ పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు మంత్రి సూచించారు. పోలీసులపై ఆశతో న్యాయం కోసం స్టేషన్ కు వచ్చే వారికి తగిన న్యాయం జరిగేలా చూడాలన్నారు. నగర సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ నగరంలో కొన్ని పోలీస్ స్టేషన్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, వాటిలో మైనర్ పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని పూర్తిచేసుకొని ప్రారంభించు కుందామని సీపీ తెలిపారు. మరో 25 పోలీస్ స్టేషన్ లు మంజూర య్యాయని తెలిపారు. బడ్జెట్లో ఈసారి పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని చెప్పారు. ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయ నిర్మాణానికి కొన్ని నిధులు తక్కువ కాగా ఎగ్జిబిషన్ సొసైటీని అడిగి వారి ద్వారా రూ.15 లక్షలు సేకరించి పనులు పూర్తి చేయడం జరిగిందని సిపి పేర్కొన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ సిటీని నిర్మిస్తుండడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ అంబర్ పేట మండల కార్యాలయం, సర్కిల్ ఆఫీస్,రిజిస్ట్రేషన్ ఆఫీసులకు సొంత భవనాలకు నిధులు మంజూరు చేయాలని మంత్రికి సూచించారు. రూ.50 లక్షల వరకైతే మండల కార్యాలయం భవన నిర్మాణానికి మంజూరు చేస్తానని, అంతకంటే ఎక్కువైతే ప్రభుత్వాన్ని అడగాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సి పి విక్రమ్ సింగ్ మాన్, ఐ జి పి ఎం. రమేష్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, డీసీపీలు చైతన్యకుమార్, వైవిఎస్ సుధీంద్ర, అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు శంభుల శ్రీకాంత్ గౌడ్, రామ్మోహన్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో అధికార పార్టీ నేతల వేధింపులు


### రాజకీయ వేధింపులకు
### దళిత మహిళా ఆర్పీ ఆత్మహత్యా యత్నం



**శ్రీకాళహస్తి, మార్చి 6 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణ మెప్మా విభాగం పరిధిలో పనిచేసే ఓ మహిళా దళిత ఆర్పీ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. బంధువులు గుర్తించి ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి కథనం ప్రకారం శ్రీకాళహస్తి పట్టణంలోని 9వ వార్డులో పార్వతీదేవి మహిళా సమాఖ్య ఆర్పీగా సరళమ్మ గత ఆరేళ్లుగా సేవలందిస్తున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక నేతలు ఆమెను తొలగించాలని అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఆమెకు వ్యతిరేకంగా వార్డు మహిళా సభ్యుల వద్ద అబద్ధపు సంతకాలు చేయించి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఏ తప్పు చేయకున్నా, సంఘాలను సమగ్రంగా నడుపుతున్నా, తప్పుడు ఫిర్యాదులు చేసి తన ప్రమేయం లేకుండానే మహిళా సమాఖ్యను గురువారం వార్డులో నడపడంతో తీవ్ర మనస్థాపానికి గురైన సరళమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. తాను ఆత్మహత్యాత్నం చేసుకోవడానికి గల కారణాలను సూసైడ్ లేఖలో రాసింది. 9వ వార్డు టీడీపీ నేతలు సుప్రజ, పుష్ప, మెప్మా సీఎంఎం జయరాం కారణంగా అని పేర్కొంది. దళిత ఆర్పీ సరళమ్మను గురువారం సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు పెనగడం గురవయ్య, జనమాల గురవయ్య పరామర్శించారు. కూటమి ప్రభుత్వంలో చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని దళితులు ఉద్యోగాలు, ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుని సరళమ్మకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# గంగవరంలో ఇష్టా రాజ్యంగా ఇసుక అక్రమ రవాణా

### చోద్యం చూస్తున్న అధికారులు



**గంగవరం, మార్చి 6 (నిఘా న్యూస్):** పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. గంగవరం పంచాయతీ చిన్నూరు గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు నడుంపల్లి సమీపంలోని అప్పిరెడ్డి చెరువులో స్మశాన వాటికను సైతం ఆక్రమించి జెసిబిలతో ఇసుకను తోడేస్తూ ట్రాక్టర్ల ద్వారా నింపి సొమ్ము చేసుకుంటున్నారు. సమీపంలోని మట్టిని సైతం ఫిల్టర్ చేసి ఇసుకను తయారుచేసి నిల్వ ఉంచి విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇసుకను టిప్పర్ల ద్వారా ఆ అక్రమ రవాణా దారుడు15, కిలోమీటర్లు సమీపంలో ఉన్న కర్ణాటకకు రాత్రికి,రాత్రే అధికారుల కన్ను సన్నల్లో ఈ అక్రమ రవాణా జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంత జరిగినా గాని భూగర్భ గనుల శాఖ,ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు పట్టించుకోక పోవడం పలు అనుమానాలు రేకెత్తిస్తోంది. ప్రభుత్వ సంపదను ప్రక్క దారి పట్టిస్తున్నా,లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్న అధికార పార్టీ నాయకుడికి అధికారులు కొమ్ముకాస్తు న్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో నడుంపల్లి గ్రామంలో ఎవరైనా మరణిస్తే మా శవాలను ఎక్కడ వేయాలని ఆ గ్రామస్తులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతనిపై ప్రభుత్వ అధికారులు ప్రజా నాయకులు ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే ఇందులో వారి చేతివాటం ఎంతో ఉందో అర్థం అవుతుంది. గతంలో వైయస్ ఆర్ సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక మట్టి అక్రమ రవాణాను అరికట్టుదామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు.ఆ తర్వాత 2024 ఎన్నికల్లో వైసీపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం జరిగిందని ప్రజలు మండిపడ్డారు. అయితే ఎన్డీఏ కూటమి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఉచిత ఇసుక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగింది. పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్, అమర్ నాథ్ రెడ్డి సొంత నియోజకవర్గంలో గంగవరం మండలం,పెద్ద పంజాణి మండలం. పలమనేరు రూరల్, మండలంలో ఎన్డిఏ కూటమి నాయకులు చెరువుల్లో గాని నదుల్లో గాని స్మశానాలు సైతం జెసిబిలతో తోడేస్తున్న వారిపై ఎమ్మెల్యే చర్యలు తీసుకొకపోతే పార్టీ పరువునల్లేరు మీద నడకేనని వారు ఆరోపించారు.

### భారతీయ కిసాన్ సంఘ్ ...

# మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా సాయిరెడ్డి






**శామీర్‌పేటం, మార్చ్ 6 (నిఘా న్యూస్):** భారతీయ కిసాన్ సంగ్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో అఖిల భారతీయ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కొండల సాయిరెడ్డిని సన్మానించడమైనది. ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కె.రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జోగినపల్లి శ్రీరంగారావు ఉపాధ్యక్షులు పన్యాల వెంకట రెడ్డి, కార్యదర్శి బోరంపేట మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు కె.సురేందర్ రెడ్డి, పి సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, మిగతా కార్యవర్గ సభ్యులు పెద్దలు పెద్ద నరసింహారెడ్డి, వివిధ మండలాల నుంచి విచ్చేసిన మండల గ్రామ కార్యవర్గ సభ్యులు గురువారం అలియాబాద్ రైతువేదిక వద్ద ఆయనను ఘనంగా సన్మానం చేశారు.

ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోనే రైతు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ఈ సమాజానికి ఆహారాన్ని అందిస్తున్నాడని తెలిపారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర ఉండాలని హెచ్చుతగ్గుల నివారణకు ఇది ఉపయోగపడుతుందని రైతు చైతన్యంతో దేశం అభివృద్ధి జరుగుతుందని రైతు రాజు అనే పద్ధతిని తిరిగి పొందాలని ఆ విధంగా ప్రభుత్వాలు అన్ని విధాల సహకరించాలని కోరారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో పనిచేస్తుందని ప్రపంచంలోనే ఎక్కువ సభ్యత్వం కలిగిన రైతు సంఘం భారతీయ కిసాన్ సంఘని తెలియజేశారు. దేశంలో దేశభక్తి కలిగిన డివోటి కార్యకర్తలకు రాష్ట్ర, జిల్లా గ్రామ స్థాయిలలో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని ప్రణాళికలు సిద్ధం చేసుకుని పని చేస్తామని తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్రంలో కిసాన్ సంఘ్ మేడ్చల్ జిల్లాను ఒక శిక్షణ కేంద్రంగా ఏర్పాటు చేసుకొని ఇక్కడ నైపుణ్యం కలిగిన కార్యకర్తల చేత శిక్షణ ఇప్పిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు స్వావలంబన కల్పించే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేశారు. మేడ్చల్ జిల్లా భారతీయ కిసాన్ సంగ్ జిల్లా కార్యవర్గము, మండల కార్యవర్గాలు, గ్రామ కమిటీలు అఖిల భారత అధ్యక్షులు ఘనంగా సన్మానించారు.



## జంబికుంత గ్రామాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారి రవి

**నిజాంపేట్, మార్చ్ 6 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో జంబికుంత గ్రామాన్ని సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ రవి మాట్లాడుతు వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేస్తున్నారా లేదని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అలాగే బోర్ మోటర్ చెకింగ్ చేసి వచ్చేది వేసవికాలం కాబట్టి నీళ్లు పొదుపుగా వాడుకోవాలని తెలియజేశారు. మోరీలు ఎప్పటికప్పుడు పూడిక తీసి బ్లీచింగ్ పౌడర్ వెయ్యాలి అలాగే దోమల మందు స్ప్రే చేయాలని పేర్కొన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో పరిశీలించి మొక్కలకు ఉదయం, సాయంత్రం పూట నీళ్లు పట్టాలి అన్ని పేర్కొన్నారు. అలాగే బాచేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో పదవ తరగతి వెనుకబడిన విద్యార్థులు ఉంటే వాళ్ల పైన ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులు 10/10 సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయుల కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సంగ్రామ్, ఎంపీ ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వాసి సిద్దుల రవికి డాక్టరేట్ ప్రధానం

### కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమే రవి




**ముస్తాబాద్, మార్చి 6 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన డా.రవి సిద్ధుల న్యూఢిల్లీలో ప్రముఖుల చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నాడు. మార్చి 05 న ప్రధానమంత్రి సంగ్రహాలయం,నెహ్రూ ఆడిటోరియం న్యూ ఢిల్లీలో కల్చర్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ నుండి గౌరవ డాక్టరేట్ ప్రతిష్టాత్మక అవార్డును డాక్టర్ సిద్దుల రవి అందుకున్నారు.

## కరీంనగర్‌లో బిజెపి శ్రేణుల సంబరాలు



**కరీంనగర్, మార్చ్ 6 (నిఘా న్యూస్):** పట్టభద్రుల శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందిన సందర్భంగా విద్యానగర్ మోడీ చౌక్ లో బిజెపి శ్రేణులు స్వీట్, మిఠాయి పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ సంద ర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ, పట్టబద్రుల శాసనమండలి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఆదరించి ఓటు వేసి గెలిపించిన ఉపాధ్యాయ, అధ్యాపక, ఉద్యోగ, మేధావులకు, పెన్షనర్లకు, పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, భూత్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, బండ రమణారెడ్డి, ఏన్నం ప్రకాష్, వాసు, నరేందర్ రెడ్డి, రాజి రెడ్డి, తిరుమల్ రెడ్డి శ్రీనివాస్, మల్లేశం, చందర్, నరసింహారెడ్డి, మాధవరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, సంజీవ్, మోహన్ రెడ్డి, రాకేష్, మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, మార్చ్ 6 (నిఘా న్యూస్):** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( మార్చి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## తూప్రాన్‌లో బిజెపి నేతల సంబరాలు



**తూప్రాన్, మార్చి 6 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మనోహరాబాద్, తూప్రాన్ బిజెపి నాయకులు పటాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.. ఉపాధ్యాయ ఉద్యోగ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలుచున్న బిజెపి పార్టీ ఇద్దరు అభ్యర్థులైన మల్క కొమరయ్య, అంజిరెడ్డి విజయం సాధించడం సంతోషంగా ఉందని దీన్నిబట్టి ఆలోచిస్తే మాత్రం తెలంగాణలోని ఎమ్మెల్సీల పరిధిలో ఉన్న జిల్లాల్లో బిజెపి ఓటు బ్యాంకు మెరుగు పడిందని వచ్చే స్థానిక ఎన్నికల సమరం సర్పంచ్ లు, జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ తూప్రాన్ లో గెలిచిన సందర్భంగా మాట్లాడారు. ఇందులో తూప్రాన్ పట్టణ అధ్యక్షులు జానకి రాంగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, బి జె పి నాయకులు కుమ్మరి నాగరాజు, జిల్లా నాయకులు జంగంపేట సాయిగౌడ్, స్వర్గం మురళి, బండారు దుర్గరాజ్ యాదవ్, సంఖ్య యాదగిరి, నర్సింహరెడ్డి, రామునిగారి మహేష్ గౌడ్, మధుసూదన్, వెంకట్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**టిడిపి మహిళా నేత సుధా రెడ్డి**
**క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు**
**సరస్వతి పూజా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించిన పులివర్తి సుధా రెడ్డి..**





**రామచంద్రాపురం, మార్చి 6 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలోనే కూడిన నాణ్యమైన విద్య అందుతుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు మండలంలోని సొరకాయలపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం పదవతరగతి వీడ్కోలు సమావేశానికి, సరస్వతి పూజా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17 నుండి 31తేదీ వరకు జరిగి 10వ తరగతి పరీక్షలలో ప్రతి ఒక్క విద్యార్థి ఏకాగ్రతతో చదివి పరీక్షలు వ్రాసి అత్యధిక మార్కులతో 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారుకష్టపడి చదివితేనే మంచి ఫలితాలను సాధించవచ్చని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు, గురువులకు మంచిపేరు వస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారని ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులక మేధో సంపత్తి ఎదుగుతుందని అన్నారు. ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి విద్య ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా రూపుదిద్దడం కోసం మోడల్ స్కూల్ లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఎన్ చిన్న బాబు, నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి,రావిళ్ళ గిరిబాబు,మాజీ సర్పంచ్లు మాధవి, పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఈ ఉమాపతి నాయుడు,కొట్టే నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు నాధమునియాదవ్,ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,డిల్లీ నాథ్ రెడ్డి,కొట్టే ధనుంజయ రెడ్డి, వసంత నాయుడు, సాయిరెడ్డి,కిశోర్ రెడ్డి,కె.జగదీష్, చేకూరి వెంకట ప్రసాద్, చంద్రబాబు యాదవ్,పూర్వ విద్యార్థులు మధుసూదన్, రమేష్, చెంగయ్య, ముని చంద్ర నాయుడు మండల విద్యాధికారి జయవేలు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**వరంగల్, మార్చి 6 (నిఘా న్యూస్):** స్టేషన్ ఘణపూర్ మండలం పల్లగుట్ట క్రాస్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వర్ధన్నపేట మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బరిగల అరవింద్ ఏ 7 ఫౌండేషన్ ప్రారంభించిన సందర్భంగా పే బ్యాక్ టు సొసైటీ అనే గొప్ప ఆలోచన దృక్పథంతో కలిగి ఏ 7 ఫౌండేషన్ వ్యవస్థాపకులు బరిగల అరవింద్ ముఖ్య అతిథిగా హాజరై 73 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నులు స్కేల్లు అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి సాంఘిక ఆర్థిక రాజకీయ అన్నీ రంగాలలో ఎదగాలని విద్యార్థులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్ స్వేరో, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఏ 7 ఫౌండేషన్ సభ్యులు అరవింద్ యాకర వంశీ అరుణ్ మనీ కన్నయ్య ప్రణయ్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## హెూంగార్డ్‌ను సత్కరించిన సిపి అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్, మార్చి 6 (నిఘా న్యూస్):** సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హెూం గార్డ్ మొహిన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి సురేష్ కుమార్ ఏసీపీ నాగయ్య ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు నిరుద్యోగుల హాజరు



**గోకవరం మార్చి 6 (నిఘా న్యూస్):** గురువారం గోకవరం నందు గల కెవిఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది నిరుద్యోగ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ కంపెనీలైన పాక్ ఖాన్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ, జీజే సొల్యూషన్, వైయస్. కె ఇంపోర్టెడ్ ప్రైవేట్ లిమిటెడ్ ల, కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆయా కంపెనీలలోని ఉద్యోగ లకు 35 మంది ఎంపిక అయ్యారు. ఉద్యోగం పొందిన వారి ఆయా కంపెనీలలో ఆకర్షణీయమైన జీతంతో పాటు వసతి, భోజన సదుపాయాలు కంపెనీలు కల్పిస్తాయని, తమ కళాశాలలో జాబ్ మేళాలను ఏర్పాటు చేసిన కంపెనీల ప్రతినిధులకు కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు కరస్పాండెంట్ డాక్టర్ పి వి. వి .ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన నేతలు




**జగ్గంపేట, మార్చి 6 (నిఘా న్యూస్):** జగ్గంపేట కు చెందిన శిరపు శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీ అమ్మాజీ దేవీ దంపతుల కుమారుడు మనోజ్ రెడ్డి హైదరాబాద్ కు చెందిన తపన్ కుమార్ రెడ్డి కుమార్తె రమాదేవిల వివాహ వేడుక హైదరాబాదులో ప్రిన్స్ ప్యాలస్(కొత్తూరు అయ్యప్ప ఆలయం దగ్గర) రంగారెడ్డి జిల్లా లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం వారి కుమారుడు మారిశెట్టి జగ్గారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దీవెనలు అందించారు.

## కత్తితో బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి**

**పెబ్బేరు, మార్చి 6 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణానికి చెందిన ఒక మహిళ వారి కుటుంబ సభ్యులపై అసభ్యకరంగా మాట్లాడడం కాకుండా కత్తి, తల్వార్‌తో చంపుతానని బెదిరించిన జంగాల మహేష్ పై కేసు నమోదు చేసినట్లు పెబ్బేరు ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పెబ్బేరు పట్టణానికి చెందిన కురువ చంద్రకళ తన చెల్లెలు కూతురు పుట్టినరోజు సందర్భంగా బుధవారం మహానందికి వెళ్లి తిరిగి అదే రోజు రాత్రి కూతురు చెల్లెలు వారి మరిది రవికుమార్ ఇంటికి రాగా తాగిన మైకంలో జంగాల మహేష్ వారితో గొడవ పెట్టుకుని కత్తి తల్వార్ తీసుకువచ్చి చంపుతానని బెదిరించినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన నేతలు



**వలిగొండ, మార్చి 6(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన నర్సమ్మ, నరసింహ కుమారుని వివాహం గురువారం స్థానిక దోనూరు ప్రతాపరెడ్డి గార్డెన్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## శాసన మండలిలో...
# యాదవ సామాజిక వర్గానికి స్థానం కల్పించండి



**పామర్రు, మార్చి 6 (నిఘా న్యూస్):** రానున్న శాసనమండలి ఎన్నికలలో యాదవ సామజికవర్గానికి స్థానం కల్పించాలని పామర్రు నియోజక వర్గం యాదవ సంఘం నాయకులు కోరారు. పామర్రు టౌన్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గౌరిపర్తి నాగబాబు యాదవ్ మాట్లాడుతూ ఈ నెలాఖరుకు ఐదుగురు ఎమ్మెల్సీలు పదవి విరమణ చేస్తుండగా వీరిలో ముగ్గురు యాదవ సామాజికవర్గానికి చెందిన వారే ఉన్నారని తెలిపారు .ఈ మూడు స్థానాలు తిరిగి యాదవ సామాజిక వర్గానికే కేటాయించాలని కోరారు.ఈ మూడింటిలో ఒకటి కృష్ణా జిల్లాకి తప్పని సరిగా ఇవ్వాలని కోరారు .గడిచిన శాసనసభ ఎన్నికలో తమ సామజిక వర్గానికి ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా కేటాయించలేదని గుర్తుచేశారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలో మెజారిటీ యాదవులు కూటమి ప్రభుత్వానికే మద్దతు పలికారని చెప్పారు .ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి నేతలు ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కృష్ణ జిల్లాలో యాదవులకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని కోరారు.గతంలో జిల్లా నుంచి బచ్చుల అర్జునుడు ప్రాతినిధ్యం వహించారని దూరదృష్టవశాత్తు అయన మరణించిన నేపథ్యంలో ఆ స్థానాన్ని జిల్లాలోని యాదవడికే కేటాయంచాలని నాయకులూ కోరారు. త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం అందజేస్తునట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో కొలుసు సుధాకర్ ,మూడే శివశంకర్ ,జొన్నలగడ్డ సురేష్ ,రామారావు ,వెంకట్ ,మదిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పి4పై త్వరితగతిన శిక్షణా తరగతులు పూర్తి చేయాలి



**బిక్కవోలు మార్చి 6 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో పి4 (పబ్లిక్,ప్రైవేట్,పీపుల్, పార్ట్నర్షిప్)సర్వేపై సమీక్ష నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఓ వి. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేది నుండి 18 వ తేది నాటికి పూర్తి చేయవలెనని ఈ నెల 6, 7 తేదీల్లో రెండురోజుల పాటు మాస్టర్ ట్రైనర్లుగా ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయ సిబ్బందికి సర్వేపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడంజరుగుతుంది అని పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం ముఖ్య లక్ష్యం అని పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని మరియు కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుంది.

ఈ సమాచారాన్ని కుటుంబాలకు వివరించి.. కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరిమితుల ఖచ్చితమైన సమాచారాన్ని యాప్లో పొందుపరచాల్సి ఉంటుందని కుటుంబాలకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉంటుందని అన్ని సమన్వయ శాఖల సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయవలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కనక మండలంలో అధికారులు అందరూ ఈ కార్యక్రమాన్ని త్వరిత గతిని పూర్తి చేయాలని ఆయన సూచించారు.

# సిపిఐ(ఎం)నేత సంక్రాంతి సతీష్ మృతి

**నివాళులు అర్పించిన సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు**





**వైరా, మార్చి 6 (నిఘా న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామం సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు, యువజన నాయకులు సంక్రాంతి సతీష్ గురువారం అకాల మరణం చెందారు. మరణ సమాచారం తెలుసుకున్న సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు సంక్రాంతి మధుసూదనరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి, పులమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాంపూడి రోశయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్ళపల్లి కృష్ణ, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, తోట నాగేశ్వరరావు, మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు, ఎస్ఆర్ ఠాగూర్ విద్యా సంస్థల చైర్మన్ సంక్రాంతి రవికుమార్, మల్లెంపాటి రామారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తమరావు, సంక్రాంతి చంద్రశేఖర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, కట్టా రాంబాబు, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, చింతనిప్పు ప్రసాద్, బంధువులు స్నేహితులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మధిరలో బీజేపీ సంబరాలు

**మధిర, మార్చి 6(నిఘా న్యూస్):** కరీంనగర్, నిజామాబాద్,మెదక్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించటం పట్ల ఆ పార్టీ కార్యకర్తలలో ఉత్సాహన్ని నింపింది. గురువారం మధిర బిజెపి కార్యాలయం నాయకులు, కార్యకర్తలు



మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణాలో బీజేపీ బలపడుతుంది అని అన్నారు.ఉపాధ్యాయుల సమస్యలు పట్ల ప్రభుత్వం పై పోరాడేది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే అని అన్నారు.ఈ సందర్భంగా మేధావులు ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్ ఓటర్స్,ఎమ్మెల్సీ అభ్యర్థులు కొమరయ్యని,అంజిరెడ్డిని గెలిపించిన ప్రతి ఒక్కరికి కృత్జ్ఞతలు తెలిపారు.తెలంగాణాలో ప్రత్యామ్నాయం బీజేపీ పార్టీ నే అని వారన్నారు.తెలంగాణ ప్రజలు బీజేపీని విశ్వశించి గెలిపిస్తున్నారు అని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటటం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్,మండల అధ్యక్షులు గుండా చంద్ర శేఖర్ రెడ్డి,పాపట్ల రమేష్,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణ రావు,గడ్డం శ్రీహరి, మాన్ కి బాద్ కన్వీనర్ మార్పకట్ల స్వర్ణకార,దర్శి అనిల్,దాసరి సాయి, పగడాల నాగేంద్ర బాబు, బియ్యవరపు రామకృష్ణ,అజారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వీరమహిళలకు ముందే వచ్చిన మహిళా దినోత్సవం




**కోరుకొండ, మార్చి 6 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ వీరమహిళ రాజానగరం మండల మహిళా సాధికార అధ్యక్షురాలు నంద్యాల లక్ష్మీని తూర్పుగోదావరి జిల్లా స్త్రీ నిధి డైరెక్టర్‌గా ఎన్నుకోవడం జరిగింది. అలాగే సీతానగరం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దళిత వీరమహిళ కందికట్ల అరుణకుమారిని తూర్పుగోదావరి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నుకున్న శుభ సందర్భంగా రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం రాయల్ కన్వెన్షన్ హాల్ నను జరుగుతున్న జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశంలో ఇరువురిని ఘనంగా సత్కరించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## వెన్నెముక సమస్యలపై అవగాహన అవసరం

**హర్ హెల్తీ స్పైన్, స్పైనల్ హెల్త్ క్యాంపెయిన్ ఆవిష్కరణ**




**హైదరాబాద్, మార్చ్ 6 (నిఘా న్యూస్):** వెన్నెముక సమస్యల పట్ల మహిళకు అవగాహన అవసరం అని సీఎస్ఎస్ హెచ్, ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు నరేష్ కుమార్ పగిడిమర్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 'హర్ హెల్తీ స్పైన్' ద్వారా అవగాహన కల్పిస్తూ భవిష్యత్‌లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడమే తమ ఉద్దేశమని చెప్పారు. ఎన్స్యూర్ హెల్తీ స్పైన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ (సీఎస్ ఎస్‌హెచ్) 'హర్ హెల్తీ స్పైన్' పేరిట కొత్త క్యాంపెయిన్ ను గురువారం కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఆవిష్కరించినట్లు తెలిపారు. విరామం లేని పనితో మహిళలు తీవ్రమైన వెన్నెముక సమస్యలతో సతమతం అవుతున్నారని,ఇందులో ముఖ్యంగా పోస్చురల్ డిసార్డర్స్, వివిధ రకాల సమస్యలు పడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెముక సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రంలో వివిధ సంస్థల ప్రతినిధులు కిరణ్మయి పెండ్యాల, సంగీతారాణి గుమ్మి, వేదా సంపత్, సుష్మిత సుందర్, మృదుల కోరాడ, స్వప్న ఆరెల్లి పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ల తీర్పును గౌరవిస్తున్నాం

- పట్టభద్రులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు



**కరీంనగర్, మార్చి 6 (నిఘా న్యూస్):** మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో తనపై నమ్మకంతో విశ్వాసంతో ఓటు వేసిన పట్టభద్రులకు, అలాగే తన గెలుపు కోసం కష్టపడి పనిచేసిన నా అభిమానులకు నా సహచరులకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. ఎన్నికల లెక్కింపు ముగిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మేధావుల తీర్పును గౌరవిస్తున్నామని తెలిపారు. గడిచిన అరెళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉద్యమకారుడిగా తనను విద్యావంతులు, ఉద్యగులు ఏంతో ఆదరించారని గుర్తుచేసుకున్నారు. జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యారంగా ఉద్యగుల సమస్యలపై అనేక పోరాటాలు చేశామని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని నా అభిమానులు ఎవరు నిరాశ చెందవద్దని, అధైర్యపడవద్దని కోరారు. ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. పట్టభద్రులకు, విద్యావంతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని రాజు స్పష్టం చేశారు. తనకు సహకరించిన మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తన ఓటమికి కారణాలను కూడా నా అభిమానులతో త్వరలో సమీక్షిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన భారతీయ భారతీయ జనత పార్టీ అభ్యర్థి చెన్నమైల్ అంజిరెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు. బీజేపీ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చందుకు, స్థానికంగా గ్రాడ్యుయేట్ కీ, విద్యావంతులకు మేధావులకు ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దనాలను రాబోయే ఇదేళ్లలో నిలబెట్టుకోవాలని ఆకాంక్షంచారు.

## పోగొట్టుకున్న ఫోను అప్పగించిన కానిస్టేబుల్



**వరంగల్, మార్చి 6 (నిఘా న్యూస్):** వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద మొబైల్ పోగొట్టుకున్న బాధితురాలి విధులు నిర్వహిస్తున్న హోం గార్డుకి దొరకగా ట్రాఫిక్ సిఐ కి సమాచారం బాధితురాలి ఆచూకీ తెలుసుకుని మొబైల్ అందించిన మహమ్మద్ రఫీ హోమ్ గార్డ్ మహమ్మద్ రఫీని అభినందించిన ట్రాఫిక్ సిఐ రామకృష్ణ.

## ఆధ్యాత్మిక జీవన ప్రయాణాన్ని మార్చే ప్రక్రియ కుంభమేళా

### మహిళా దక్షత సమితి సదస్సులో వక్తలు




**హైదరాబాద్, మార్చి 6 (నిఘా న్యూస్):** విద్యాసంస్థలు కుంభమేళాపై శాస్త్ర, ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని నగరంలోన మహిళా దక్షత సమితి (ఎండీఎస్) నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వక్త, రచయిత్రి అంజు పొద్దార్, ముఖ్య అతిథులుగా హిందీ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడు షీల్ కుమార్ జైన్, రోగి సహాయత ట్రస్ట్ ట్రస్టీ విమలా బద్రుక హాజరయ్యారు. వారికి ఎండిఎస్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్, శారదా గుప్తా, మున్నా జగేటియా సాదర స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ ఎండిఎస్ విద్యా సంస్థలను పరిచయం చేశారన్నారు. ఇటువంటి సాంస్కృతిక, విద్యా కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విమలా బద్రుకా తన ప్రసంగంలో కళాశాలలోని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం వారి చదువులపై దృష్టి పెట్టాలని కోరారు. షీల్ కుమార్ జైన్ మహా కుంభమేళాకు హాజరైన తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. ఇది లోతైన ఆధ్యాత్మిక, జీవితాన్ని మార్చే ప్రయాణంగా అభివర్ణించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భాష్యం



**బెల్లంకొండ, మార్చి 6 (నిఘా న్యూస్):** గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు గురువారం జరిగిన ప్రభుత్వ చీఫ్ విప్,వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు బంధువు శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ వారి వెంట టీడీపి నాయకులు పాల్గొన్నారు.

## నాచారంలో గుర్తు తెలియని వ్యక్తి శవం



**నాచారం, మార్చ్ 6 (నిఘా న్యూస్):** నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు పోలీసులకు సమాచారం అందింది సుమారుగా వయసు 50 సంవత్సరాలు వ్యక్తి గా నిర్ధారించారు. దుస్తుల్లో ఆధార్ కార్డు ఆధారంగా అతడు ఝూరండ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మరణించిన వ్యక్తి నాచారం ఐ డి ఏ ఇండియన్ స్పిరిట్స్ కంపెనీ దగ్గరలో శవం లభ్యమైందని పూర్తి వివరాల కోసం విచారణ చేపట్టాలని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నమని నాచారం ఎస్సై మై బెల్లి తెలిపారు.

## జగన్ శ్రీ రెడ్డికి ఎక్కువ... రోజా రెడ్డికి తక్కువ

### పవన్ పై జగన్ వ్యాఖ్యలకు నిరసనగా జనసేన వీరమహిళ సుభాషిని




తిరుపతి, మార్చి 6 (నిఘా న్యూస్): జగన్మోహన్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తప్పుబడుతూ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని తిరుపతిలో గురువారం వీరమహిళలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మాటలు కుళాయిల వద్ద మహిళలు మాట్లాడేలా ఉన్నాయని, మా అధినేత పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యేకి తక్కువ, కార్పొరేటర్ కు తక్కువ అనడం చూస్తుంటే జగన్ రెడ్డికి మతిభ్రమించినట్లు వుందని ఆమె విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చంచలగూడకి ఎక్కువ. అండమాన్ కి తక్కువని, ఉప్పల్ బాలుకి ఎక్కువ. కే ఏ పాల్ కు తక్కువని, శ్రీ రెడ్డికి ఎక్కువ. రోజా రెడ్డికి తక్కువ అని జగన్ పై ఆమె మండిపడ్డారు. మీ నాన్న అనే పేరు లేకపోతే నువ్వు బఠానీలు అమ్ముకునే దానికి కూడా పనికి రావని, జగన్ కి ఉన్న 11 మందిని తీసుకొని ముందు అసెంబ్లీకి వచ్చి అక్కడ మీ ఏడుపులు ఏడవాలన్నారు. మరొకసారి మా పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే గాలిలో కలిసి పోతావని, ఒకసారి పాతాళానికి తొక్కుతానని చెప్పి మిమ్మల్ని 11 మందికి పరిమితం చేసిన విషయం ఆమె గుర్తు చేశారు. ఇలానే మాట్లాడితే ఈసారి మా అధినేత మీకు ఒక్క సీటు కూడా రాకుండా చేస్తారని అమే జోష్యం చెప్పారు. మీడియా సమావేశంలో వంశీ,దుర్గ, మధులత, జయంతి,శిరీష, శాంతీ, ఆది తదితరులు పాల్గొన్నారు.

## ట్రక్కు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరి పరిస్థితి విషమం




**వరంగల్ మార్చి 6 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో ప్రమాదవశాత్తు 50 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తా పడి ఒకరు మృతి చెందారు ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది 30 మంది కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి జీడిగడ్డతండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లికి 50 మంది కూలీలు మిర్చి ఏరడానికి వెళుతుండగా జరిగిన ప్రమాదం గాయపడ్డ వారిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఒక ట్రక్కులో 50 మంది ప్రయాణం చేయడం ప్రాణాలతో చెలగాటం, ఓవర్ లోడ్ కారణంగానే బండి కింద పడింది అంటూ స్థానికులు తెలిపారు.

## స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా మహిళా ఇన్ స్పెక్టర్లు

### కాచిగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా జ్యోత్స్న తల్లోజు నియామకం




**హైదరాబాద్, మార్చ్ 6(నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ నలుగురు మహిళా ఇన్ స్పెక్టర్లను స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మహిళ అధికారులు స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి తీపి శుభాకాంక్షలు తెలిపారు. సెంట్రల్ జోన్ డబ్ల్యూపీఎస్ ఎస్.హెచ్.ఓ జ్యోత్స్న తల్లోజును కాచిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా నియమిస్తూ సిపి ఉత్తర్వులు జారీ చేశారు. దోమాట దిబోరాను మేయిన్ పిసిఆర్ నుండి ఎస్.హెచ్.ఓ డబ్లు పిఎస్ సెంట్రల్ జోన్ కు బదిలీ చేశారు. చిట్టీ బుద్రను టాస్క్ ఫోర్స్ అడ్మిన్ నుండి ఎస్.హెచ్.ఓ సెక్రెటరియెట్(లేక్) పి.ఎస్ కు బదిలీ చేశారు. పి.వెంకట లక్ష్మీ సిసిసి నుండి ఎస్.హెచ్.ఓ ట్రాఫిక్ పిఎస్ నాంపల్లి కి బదిలీ చేశారు. అలాగే కాచిగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ చంద్ర కుమార్ ను మేయిన్ పిసిఆర్ కు బదిలీ చేశారు.

## మత్తుకు బానిసలు కాకుండా..

# పిల్లలను కాపాడుకోవాలి

### వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు



సిద్దిపేట, మార్చి 6 (నిఘా న్యూస్): గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటల్స్, పాన్ షాప్స్ కిరాణా షాపులలో ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా మిరుదొడ్డి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది, సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ గుడి... మాదంటే మాదని ఘర్షణ



**చంద్రగిరి, మార్చి 6 (నిఘా న్యూస్):** మండలంలోని శ్రీనివాస మంగాపురంలో తిరుపతి భాకరాపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ కనకదుర్గమ్మ గుడి మాది అంటూ ఒక వర్గం. మీది కాదు మాది అంటూ మరొక వర్గం గురువారం ఉదయం ఘర్షణ పడ్డారు. పూసలు అమ్ముకునే జీవించే సుగాలీలు కుల దైవంగా భావించి పూజలు చేసుకునేవారు. వీరు వ్యాపార నిమిత్తం బళ్లారి, బెంగళూరు, అనంతపురం, తిరుపతి ప్రాంతాలలో స్థిరపడ్డారు. గురువారం సుగాలీలందరూ శ్రీ కనకదుర్గమ్మ కు ప్రత్యేక పూజలు చేసేందుకు దేవాలయం కు చేరుకున్నారు. స్థానికంగా ఉన్న ప్రజలు కనకదుర్గమ్మ గుడి మాది మీరేంటి పూజలు చేసేదంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో సుగాలీలందరూ మా పూర్వీకుల నుండి కనకదుర్గమ్మను పూజించుకునేవారమని స్థానికులతో వాగ్వివాదానికి దిగడంతో ఉధృత వాతావరణం ఏర్పడింది. విషయం తెలుసుకున్న చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాల మధ్య ఘర్షణ అదుపు చేయడానికి ప్రయత్నించగా ఒక వర్గం వారు పోలీసులపై తిరగబడ్డారు. కనకదుర్గమ్మ గుడి వివాదం స్థానికులు, స్థానికేతరుల మధ్య వివాదం తార స్థాయికి చేరింది. చివరికి పోలీసులు వివాదాన్ని సర్దుబాటు చేశారు. సుగాలీలు శ్రీ కనకదుర్గ అమ్మవారి కి పూజలు చేసుకుని వెళ్లిపోయారు.

## వైఎస్సార్ లేక పోతే...

# జగన్‌ను ఎవరూ గుర్తుపట్టరు


### జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి



**తిరుపతి, మార్చి 6 (నిఘా న్యూస్):** తన తండ్రి ముఖ్యమంత్రి పదవి చేపట్టాకే ప్రజాప్రతినిధిగా జగన్మోహన్ రెడ్డి ఎన్నికైయ్యార్న వాస్తవాన్ని మరిచి పవన్ కళ్యాణ్ పై విమర్శించడం తగదని జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి అన్నారు. గురువారం ఉదయం రాజా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా కావాలని జగన్మోహన్ రెడ్డి పదే పదే అడుక్కోవడం ఆయన పదవీ కాంక్షకు నిదర్శన మన్నారు. తొలిసారి ఎమ్మెల్యే అయిన పవన్ కళ్యాణ్ నిబంధనలు గుర్తు చేస్తే పరదాల రెడ్డి ఫ్రస్టేషన్‌లో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. పవన్ కళ్యాణ్ కార్పోరేటర్‌కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువన్న జగన్మోహన్ రెడ్డి వార్డు మెంబర్ కు ఎక్కువ సర్పంచ్ కు తక్కువని ఆయన ఎద్దేవా చేశారు. చెట్టు పేరు చెప్పి కాయ లమ్ముకున్నట్లు వైఎస్సార్ పేరు చెప్పుకుని జగన్మోహన్ రెడ్డి ఎంపి, ఎమ్మెల్యే, సొంత పార్టీ ఏర్పాటు చేసుకుంది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ విలాసవంతమైన జీవితాన్ని వదిలి రాష్ట్ర ప్రజల కోసం పదేళ్ళు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిలిచిన నాయకుడని ఆయన చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పేరు చెబితే 11 సిబిఐ కేసులు, కోడికత్తి, గొడ్డలి పోటు గుర్తు వస్తాయని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఆయన చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే గెలుస్తాడన్న గ్యారంటీ లేదని ఆయన తెలిపారు. ఇకనైనా జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై అవాకులు చెవాకులు పేలడం ఆపకపోతే తగిన మూల్యం జనసైనికులు ఇస్తారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు బాబ్జీ, రాజేష్ ఆచ్చారి, కీర్తన, మునస్వామి, ఆముదాల వెంకటేష్, రమేష్ నాయుడు, పవన్, హేమంత్, జానకిరామి రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



నిత్య పూజలు అందుకుంటున్న రెండవ శ్రీ జగజ్జననీ నంద్యాల దేవాలయంలో శ్రీ జగజ్జననీ ప్రతిష్ఠా షోడశ వార్షికోత్సవ పూజలు గురువారం ప్రారంభమైనాయి. ఈనెల 10వ తరగతి తేదీ వరకు నిర్వహించే పాంచాహ్నికదీక్షలో పురుషులు మహిళలను సాంప్రదాయ దుస్తులతోనే ఆలయంలోకి అనుమతిస్తారని నిర్వాహకులు తెలిపారు.
– నంద్యాల, మార్చి 6 (నిఘా న్యూస్):



బిజెపి రాష్ట్ర నాయకురాలు కళ్యాణం గీతారాణి పుత్రుడి వివాహం సందర్భంగా గురువారం కేంద్ర మంత్రి బండి సంజయ్ నూతన దంపతులను ఆశీర్వదించారు. గీతారాణి, సూర్య ప్రకాష్ దంపతుల కుమారుడు డాక్టర్ రాహుల్, డాక్టర్ సుష్మ వివాహం ఔషపురంలోని రాక్ ఎంక్లేవ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా సంఘం నేతలు, కురుమ సంఘం నేతలు అధిక సంఖ్యలో హాజరైనారు.
– బోడుప్పల్, మార్చి 6 (నిఘా న్యూస్):

## నేటి నుంచి.. ఆన్ లైన్‌లో ఎస్ఆర్ హెచ్ మ్యాచ్ టికెట్లు

### ఈనెల 22 నుండి ఐపీఎల్ మ్యాచ్ ప్రారంభం




ఉప్పల్, మార్చి 6(నిఘా న్యూస్): ఐపీఎల్ ఈ నెల 22న ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎస్ఆర్ హెచ్ కీలక ప్రకటన చేసింది. మార్చి 23న ఎస్ఆర్ హెచ్‌తో రాజస్థాన్ రాయల్స్ తలపడనుంది. మార్చి 27న ఎస్ఆర్ హెచ్‌తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. ఉప్పల్లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరుగనున్న ఈ మ్యాచ్ లకు సంబంధించిన టిక్కెట్లు 7వ తేదీ శుక్రవారం ఉదయం 11గంటలకు జోమాటోకు చెందిన డిస్ట్రిక్ యాప్ లో అందుబాటులో ఉంటాయని ఎస్ఆర్ హెచ్ యాజమాన్యం తెలిపింది.

## మినుములకు గిట్టుబాటు ధర కల్పించాలి

### ఎపి కౌలు రైతుల సంఘం కృష్ణాజిల్లా ద సహాయ కార్యదర్శి శీలం



**కూచిపూడి, మార్చ్ 6 (నిఘా న్యూస్):** ప్రస్తుతం కృష్ణా జిల్లాలో నల్ల బంగారం గా పిలుచుకునే అపరాల పంట అయిన మినుము పంటను రైతులు మాసూలు చేయటం జరుగుతున్నది. కౌలు రైతులకు లాభం చేకూర్చే మినుము పంట కు గిట్టుబాటు ధర లేక రైతాంగం అప్పుల పాలు కావలసిన పరిస్థితి ఏర్పడింది. గత సీజన్లో మినుము ధర 100 కేజీలు సుమారు 9 వేల రూపాయలు ఉంది. ప్రస్తుతం 7,500 నుంచి 7,900 వరకు ఈ సీజన్ ధర నడుస్తుంది. రైతులు గత సీజన్ కన్నా ఈ సీజన్‌కు మినుము ధర తగ్గటంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. పెరిగిన పురుగు మందులు ధరలతో ఇప్పటికే రైతులు ఎకరానికి సుమారు 30వేల రూపాయలు పెట్టుబడి పెట్టినారు. ఎక్కువమంది కౌలు రైతులు ఈ పెట్టుబడికి పురుగుమందుల షాపులలో అప్పులు చేసి ఉన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మిర్చి ధర లేక రైతులు లబోదిబో అంటున్నారు. మరోపక్క మినుము ధర తగ్గటంతో ఇటు మినుము పండించిన రైతాంగంలో ఆందోళన మొదలైనది. ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఉండేలా యుద్ధ ప్రాతిపాదికన చర్యలు చేపట్టి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మినుము పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎపి కౌలు రైతుల సంఘం కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేశారు.

## మామిడిలో ఫ్రూట్ కేర్, మార్కెటింగ్‌పై..

# రైతులకు అవగాహన

- మామిడి గుజ్జు పరిశ్రమలతో నేరుగా సత్సంబంధాలు పెట్టుకోవడం వలన దళారుల వ్యవస్థను అరికట్టవచ్చు
- ఉద్యాన అధికారి బి.దశరథ రామిరెడ్డి



**చంద్రగిరి, మార్చి 6 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం మామిడి రైతులకు ఉద్యాన శాఖ అధికారిణి ఎస్.శైలజ ఆధ్వర్యంలో మామిడిలో ఫ్రూట్ కేర్ యాక్టివిటీస్ మార్కెటింగ్ పైన రైతులకు అవగాహన నిర్వహించడం జరిగింది. జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు సంఘాలను ఏర్పాటు చేసుకోవడం, మామిడి గుజ్జు పరిశ్రమలతో నేరుగా సత్సంబంధాలు పెట్టుకోవడం వలన మధ్య దళారుల వ్యవస్థను కొంత వరకు అరికట్టవచ్చని పేర్కొన్నారు. టేబుల్ రకాలను బయటి రాష్ట్రాలకు, పొరుగు దేశాలకు అధిక ధరకు రైతు సంఘం సహకారంతో అధిక ధరకు అమ్మే అవకాశం ఉంటుందని, ప్రభుత్వం సంఘాల అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు.మామిడిలో ఫ్రూట్ కవర్స్ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు, టేబుల్ వెరైటీస్‌కు పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్స్ కట్టడం వలన కాయ నాణ్యత పెరిగి రైతు రెట్టింపు ధరకు పంటను అమ్మవచ్చని తెలిపారు. ఒక హెక్టారుకు పది వేలు ఫ్రూట్ కవర్స్ కు పది వేలు రూపాయలు రాయితీ ఇస్తుందని,రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని తెలిపారు. రైతులు పూర్తి సమాచారం కొరకు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని తెలిపారు.రాస్ కె.వి.కె.సీనియర్ శాస్త్రవేత్త పి.ఎస్.సుధాకర్ మాట్లాడుతూ జొన్న గింజ దశలో ఉన్న మామిడికీ తప్పకుండా నీరు అందించాలని,ఎండ తీవ్రతను బట్టి 7లేదా10 రోజులకు ఒకసారి నీరు పెట్టాలని,నీరు పెట్టడం వలన పిందె రాలే శాతం తగ్గుతుందని తెలిపారు. సరైన నీటి యాజమాన్యం పాటించకుండా ప్రతి రోజు నీరు పెట్టడం వలన పిందెలు ఎక్కువ రాలడమే కాకుండా,తెగుళ్ల సమస్యలు,పోషకాలు లోపం ఎక్కువ అవుతుందని తెలిపారు. పది సంవత్సరముల పైబడిన తోటలకు ఒక్కో చెట్టుకు 300లీటర్ల నీరు అవసరం అవుతుందని తెలిపారు. ప్రస్తుతం వాతావరణంలో వేడి శాతం,గాలిలో తేమ శాతం పెరగడం వలన నల్ల తామర పురుగు ఉధృతి అధికం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. కనుక నివారణకు ఎక్స్ పోనస్–0.3మి.లీ(లేదా)స్పైనోసాడ్–0.3మి.లీ, లేదావేపనూనె–3 మి.లీ.(లేదా) అజాడిరక్టిన్ 10000 పి.పి.ఎం–1మి.లీ.,మాంకోజెబ్–2.5 గ్రా., బోరాన్–1గ్రా. మరియు గమ్ 0.5మి.లీ ఒక లీటరు నీటికి కలిపి బఠాణీ గింజ పరిమాణంలో పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ,మండల వ్యవసాయ అధికారి పుష్పలత, మాజీ ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి, దామలచెరువు పంచాయతీ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, గ్రామ ఉద్యాన సహాయకురాలు దేవకీ, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వంకాయల చెరువును చెరబట్టిన మట్టి మాఫియా

### అక్రమంగా మట్టిని తరలిస్తున్న జెసిబి ట్రాక్టర్లు సీజ్



**పలమనేరు, మార్చి 6 (నిఘా న్యూస్):** అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక జెసిబి రెండు ట్రాక్టర్లను గురువారం పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు మండలంలోని గంగవరం పంచాయతీ చిన్నూరు గ్రామానికి చెందిన చిట్టిబాబు అనే వ్యక్తి గంగవరం రెవెన్యూ పరిధిలోని చిన్నూరు సమీపంలో గల వంకాయల చెరువులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చెరువులోని మట్టిని జెసిబి ల సహాయంతో ట్రాక్టర్లకు నింపి అక్రమంగా తరలిస్తున్నాడని సమాచారం రావడంతో అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేయగా చిట్టిబాబుకు జెసిబి తో పాటు పలమనేరు రూరల్ మండలం టీ ఒడ్డురుకు చెందిన, మల్లికార్జున రూపేష్ ల ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తూ పట్టుబడ్డ ఒక జెసిబి రెండు ట్రాక్టర్లను గనులు భూగర్భ శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.చిట్టిబాబు అనే వ్యక్తి తమ గ్రామ సమీపంలోని వంకాయల చెరువును చెరబట్టి గత ఆరు నెలలుగా చెరువులో అక్రమంగా మట్టిని రవాణా చేస్తూ చెరువులో భారీ గుంతలు చేసి ప్రమాద భరితంగా తయారై చెరువు నామరూపాలు లేకుండా చేశాడని స్థానికులు ఆరోపించారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేను ఆహ్వానించరా..?

### అంబర్‌పేటలో ప్రోటోకాల్ రగడ



**అంబర్‌పేట, మార్చ్ 6(నిఘా న్యూస్):** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అంబర్ పేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల సందర్భంగా అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం దుర్మార్గమని అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ ఆరోపించారు. గురువారం అంబర్ పేట డివిజన్ టిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులు నజయ్ ముదిరాజ్,సూరి ముదిరాజ్, నరేందర్, ఇంద్రా లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. డివిజన్ లోని బాగ్ అంబర్ పేట్, నల్లకుంట, కాచిగూడ డివిజన్‌లలో పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించాలని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు అంబర్ పేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను, బిఆర్ఎస్ కార్పొరేటర్‌లకు అధికారులు సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. నిబంధన ప్రకారం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లకు ఆహ్వానాలు పంపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. అన్ని వర్గాల ప్రజల మద్దతుతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కాలేరు వెంకటేష్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారని, భవిష్యత్తులో కూడా చేపడతారని ఆయన తెలిపారు. అలాంటి ప్రజా నాయకుడిని ప్రభుత్వ కార్యక్రమానికి ఆహ్వానించక పోవడం, ప్రోటోకాల్ పాటించకపోవడం ఎంతవరకు సమంజసం మన్నారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి కారణంగానే అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలు సందర్భంగా అధికారులు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

## స్థానికులకే ఉపాధి, ఉద్యోగాలు : మంత్రి శ్రీధర్ బాబు


- లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణాలకు భూమి పూజ
- భూనిర్వాసితుల రుణం తీర్చుకుంటాం : కెఎల్ఆర్
- డిసిపి కార్యాలయానికి శంకుస్థాపన చేసిన శ్రీధర్ బాబు



**మహేశ్వరం, మార్చి 6 (నిఘా న్యూస్):** ఫోర్త్ సిటీతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలో వచ్చే ప్రతీ పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో డిసిపి కార్యాలయం, లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మహేశ్వరం, కందుకూరు మండలాల్లో రూ. 12 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ లెన్స్ కార్ట్ పరిశ్రమ ఏర్పాటుకు 52 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటా యించిందన్నారు. రూ.1500 కోట్ల పెట్టుబడితో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించే కళ్ల అద్దాల పరిశ్రమలో 1500 మందికి ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భూములిచ్చిన రైతన్నలకు ప్లాట్లు, పరిహారం, ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేస్తామని ఐటీ మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న ఇక్కడి రైతులకు తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. లెన్స్ కార్ట్ పరిశ్రమతో మహేశ్వరం నియోజకవర్గం బ్రాండ్ ఇమేజ్ మరింత పెరగనుందని తెలిపారు. తాను చెప్పగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు సహా ఉన్నతాధికారులు, పరిశ్రమల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, నాయకులు దీప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, జానకిరామ్, బొర్ర జగన్ రెడ్డి, షేక్ జహంగీర్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జి ఎర్ర చంద్రమోహన్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి సహకరించని కిషన్ రెడ్డి

- హైదరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం
- నగర ఇన్ చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్
- అంబర్ పేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం



**అంబర్‌పేట, మార్చ్ 6(నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గంలోని బాగ్ అంబర్ పేట్, నల్లకుంట, కాచిగూడ డివిజన్లలో రూ.4.90 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నగర ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి మాజీ ఎంపీ వి.హనుమంతరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అంబర్ పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హనుమంతరావు ఆధ్వర్యంలో అంబర్‌పేట నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి ప్రతిపాదనలతో దాదాపు ఐదు కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామని తెలిపారు. వీలైనంత తొందరలో పని పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. భవిష్యత్తులో నియోజకవర్గానికి సంబంధించి ఏ సమస్య ఉన్న పెద్దల ద్వారా తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోతుందన్నారు. అప్పటి బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, ప్రజల ఆకాంక్షల కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతూ అన్ని రకాల కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాలని మంత్రి కోరారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తగినన్ని నిధులు కేటాయించలేదని, వరదలు వచ్చినప్పుడు సహకరించలేదని మంత్రి ఆరోపించారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించడం లేదని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి కేంద్ర మంత్రి అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఫెడరల్ సిస్టంలో ప్రభుత్వాలను గత పది సంవత్సరాలు అడగలేదని తప్పించుకున్నారని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిందేనని, బరాబర్ అడుగుతామన్నారు.

రాష్ట్రానికి అన్యాయం చేస్తే పరిస్థితి తెస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఈ దేశంలో ప్రజాస్వామిక విధానం ద్వారా తెలంగాణకు సరైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ బిడ్డలుగా అభివృద్ధికి సహకరించాలని మంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుశంభుల ఉషశ్రీ, గడ్డం శ్రీధర్ గౌడ్, కోటం అనిల్ కుమార్, రావుల సుధాకర్, చెంగలి సుధాకర్, సందీప్ గౌడ్, కోట్ల కిరణ్ కుమార్, రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీలు





**శామీర్‌పేట, మార్చి 6 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లాలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ ఎమ్.డి. ఎన్.హెచ్.ఎం, తెలంగాణ ఆదేశాల మేరకు, గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రైవేట్ పిసిపి ఎన్‌డిటి సదుపాయాలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ ప్రత్యేక తనిఖీల కోసం డాక్టర్ సి.ఉమా గౌరి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

ఈ బృందంలో డా.సత్యవతి, డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్, హెల్త్ ఆఫీసర్, కీసర డివిజన్ డాక్టర్ గీత, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్ట విభాగం డాక్టర్ చంద్రకళ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, పిసిపిఎన్‌డిటి డా.వినోద్, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్ట ప్రకారం జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీలు చేయడం జరిగింది. తనిఖీలు నిర్వహించిన వైద్య ఆసుపత్రులు ఈసీఐఎల్‌లోని (శ్రీకర హాస్పిటల్స్), (ఈసీఐఎల్ శ్రీ నందక ఫెర్టిలిటీ), (లాపరోస్కోపీ హాస్పిటల్), (కొంపల్లిలోని మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్), (కొంపల్లి శ్రీకర హాస్పిటల్), (సినీ ప్లానెట్ సమీపంలోని, కొంపల్లి), (అంకుర హాస్పిటల్, కూకటపల్లి) (హాస్పిటల్, ఉప్పల్) లోని తనిఖీల సమయంలో అధికారులు పరిశీలించిన అంశాలు ఇవే పిసిపిఎన్‌డిటి చట్టానికి అనుగుణంగా సదుపాయాల నమోదులు, అనుమతులు పరిశీలించడం రికార్డు నిర్వహణ, ఇందులో ఫామ్ – ఎఫ్ ఎంట్రీలు, స్కాన్ నివేదికలు, పేషెంట్ అనుమతి పత్రాలు ఉండడం తప్పనిసరి అల్ట్రాసౌండ్ యంత్రాల వినియోగం, అర్హత కలిగిన వైద్యులు మాత్రమే వాటిని ఉపయోగిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేయడం తప్పనిసరిగా జరిగింది.

అలాగే బోర్డులు, నోటీసులు పిసిపిఎన్‌డిటి చట్ట నిబంధనల ప్రకారం ప్రదర్శించబడుతున్నాయా, లేదా అర్హతలు శిక్షణ, గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలకు సంబంధించి అవసరమైన అర్హతలు కలిగి ఉన్నారా అని తనిఖీ చేయడం జరిగింది. సి – సెక్షన్ ఆడిట్లు, ప్రసవ శాలల్లో సిజేరియన్ డెలివరీల సంఖ్య, కారణాలను సమీక్షించడం జరిగింది. అనంతరం డాక్టర్ సి.ఉమా గౌరి మాట్లాడుతూ ఈ ప్రత్యేక తనిఖీలు జిల్లాలోని అన్ని ప్రైవేట్ వైద్య కేంద్రాల్లో నిర్వహించ బడుతాయని, పిసిపి ఎన్‌డిటి పోర్టల్ ద్వారా జిల్లా డిఎం, హెచ్‌ఓ లాగిన్ ద్వారా వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రతి రోజు పోర్టల్‌లో నమోదైన డేటాను రాష్ట్ర స్థాయి మానిటరింగ్, ఇంప్లిమెంటేషన్ కమిటీ (ఎస్ఎల్ఎంఐసి) సభ్యులకు సమర్పించి, ఈ ప్రత్యేక డ్రైవ్ లను పర్యవేక్షిస్తామని తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com